వేగుంజుకృష్ణ గ్రంథమాల

శృంగార సుధా సముద్ర పూర్ణచంద్రోదయము.

200 సం॥ లకుఁ బూర్వము వ్రాయఁబడిన కావ్యరత్నము.

For REFERENCE ONLY

చెన్నూరి శోభనాద్రికవి.

వేగుంజుక్క గ్రంథమాలనుండి వెలువడిన శృంగారరస ప్రధాన సరస ప్రబంధరత్నములు-విక్రయమునకు సిద్ధముగనున్నవి.

1. సరసశృంగారము—పూర్వకవి ప్రణీతము చిత్రపటశోభితము
నిండు కేలికో బైండు—ఫెదర్ వెయిట్
కాగితముపై ముద్రితము విలువ రూ. 2-8-0.

2. శృంగార సురతాణి—పూర్వకవి ప్రణీతము విలువ 2-8-0.

3. శృంగారసంధ్య—విలువ 2—0—0.

కామాక్షి సరసము—విలువ 0—2—0.

మా గ్రంథముల విలువ మనియార్డరుద్వారా ముందు మాకు అందజేసినయెడల ఖర్చులుమేమే భరించుకొని పంపెదము వీ. పీ. ద్వారా పంపవలసినయెడల వలయువారే ఖర్చులు భరించుకొనవలెను. నవలలు, డిటెక్టివ్ నవలలు, నాటకములు వగైరా లిష్టుకోరినయెడల పంపబడును.

భాగవతుల నరసింహశర్మ,
వేగుంజుక్క గ్రంథమాల, బరంపురం, (గంజాం జిల్లా.)

For REFERENCE ONLY
న-21.

వేగుఁజుక్క గ్రంథమాల:—56.

(చెన్నూరి శోభనాద్రికవి ప్రణీతము)

Printed & Published by:—

Proprietor.

BERHAMPUR, (Ganjam.)

[విలువ 1—8—0.] ఖర్చులు కొనువారే భరించవలెను.

For copies apply to the Publisher.

శృంగారసుధాసముద్రపూర్ణచంద్రోదయము.

పీఠిక

శ్రీరంగం సోమేశ్వరశాస్త్రిగారు—బిఏ. బి. ఇడి.

"కతి కవయః కతి కృతయః కతి లుప్తాః కతి చరంతి కతి శిథిలాః" అని నీలకంఠదీక్షితులు చెప్పినటుల వాఙ్మయారణ్యమునందనేక గ్రంథములు లుప్తప్రాయములయి యుండును. పరిశోధకుల యొక్కయు భాషాసేవకులయొక్కయు దీక్షచే కొన్నిగ్రంథములు పైకివచ్చుచుండును. వీరేశలింగముగారి కవుల చరిత్రయందు మాత్రము శ్రుతపూర్వమయిన యీప్రబంధము నేటిదనుక ముద్రితముకాలేదు. ప్రాచ్యలిఖిత పుస్తకాలయమునందలి శిథిలప్రాయమయిన యొకప్రతినుండి యీప్రబంధమును బ్ర. శ్రీ. భాగవతుల నృసింహశర్మగారు వ్రాయించి తెప్పించిరి. అచ్చటచ్చట గ్రంథపాతములుండుటచే శ్రీ శర్మగారిన్నాళ్లు వానిని పూర్తిచేసి నేటికి తమగ్రంథమాల యందచ్చువేయించిరి.

ఈ ప్రబంధమునందలి కథ బిల్హణీయమని చెప్పబడెడు బిల్హణ చారిత్రము. చెళ్లపిళ్ల నరసకవి యామినీపూర్ణతిలకావిలాసమనియు, పండిపెద్ది లక్ష్మణస్వామి బిల్హణీయమనియు నీ కథనాధారముచేసికొని ప్రబంధములను రచియించిరి. శృంగారసుధాసముద్రపూర్ణచంద్రోదయమును రచియించిన కవి చెన్నూరి శోభనాద్రి. ఇతడు పండితవంశజుడనియు సాహిత్యపటిష్ఠుడనియు ననుటకు "ఉ॥ పన్నగసార్వభౌమ పరి-భాషిత" అను పద్యముసాక్షి.

కృతిపతియగు గుమ్మడపుపాపయ్య పద్మనాయక వంశస్థుడు.

ఇతఁడు సామాన్యముగా చిన్నజమీందారయ్యును కవి యితనిని నరనాయక శిరోమణియనియు, ప్రభుకుంజరుఁడనియు సంబో ధించుటచే నీతఁడు విద్యాలోలుఁడనియు విద్వాంసులను బహు మానించువాఁడనియుఁ దెలియుచున్నది.

ఈ కవి కవిత్వము పదలాలిత్యము అర్థ సంపదకలిగి మిక్కిలి హృదయంగమముగా నున్నది.

ఈ గ్రంథనామమునుబట్టి సరస శృంగారరస ప్రధాన మని చెప్పవచ్చును. అట్లయ్యు నీకవి యసభ్యవర్ణనముల పోంతఁ బోక యౌచిత్యభంగముగాకుండ తుదదాఁక నీగ్రంథము వ్రాసెను. ఈ గ్రంథమును మిక్కిలి శ్రద్ధతోఁ బరిష్కరించి శిథిలభంగములను పూర్తిగావించి యాంధ్రలోకమున కందించిన శ్రీ భాగవతుల నృసింహశర్మగారు ధన్యులు. ఇట్టిగ్రంథములనేకములు వారి గ్రంథమాలయందు ప్రకటింపఁబడుగాకయని మదీయాశయము.

ఇట్లు విబుధ విధేయుఁడు
శ్రీరంగం సోమేశ్వరశాస్త్రి.

THIS CANCELS ALL PREVIOUS RULES.

Estd-in 1911.



1911 సం॥ స్థాపితము.

భాగవతుల

నరసింహశర్మ,

ప్రొప్రయిటర్,

వేగుచుక్క గ్రంథమాల

పురాదోస్త్వారి వీథి

బరంపురం, (గంజాం).

1936.

—: నిబంధనలు. :—

నిరూపక నవలలు, సాంఘిక నవలలు, పుణ్యచరిత్రములు, మృదుమధుర ప్రబంధములు, మనోహర నాటకములు, మనోల్లాసకరములగు, ఇతిహాసములు, చక్కనికాగితముపై, రమ్యమగు అచ్చుతో రెండుమాసముల కొకటి చొప్పున వెలువడును.

2. గ్రంథము వెలువడిన వెంటనే ముందుగా చందాదారులకు ఒక్కొక్క గ్రంథము ఒక్కొక్క రూపాయికి నొసంగబడును. ఖర్చులు ప్రత్యేకము, (ఇతరులకు ప్రతిగ్రంథము రూ. 1-8-0) వి. పి. గా పంపినయెడల ఖర్చులధికమగును. గనుక సం॥ చందా ముందుగా మొదటి వి. పి. తోనే వసూలు చేయబడును. ఇది చందాదారులకు లాభకరము.

3. ఆరుగ్రంథములు సం॥నకు ఖర్చులతో (వి. పి. చేసిన యెడల) రూ. 9-0-0 అగును గనుక రూ. 6-0-0 ముందు (ఎడ్వాన్సుగా) బంపు చందాదార్లకు ఎట్టి ఖర్చులుండవు.

(రూ 7-2-0 అడ్వాన్సుగాఁ బంపినయెడల 6 గ్రంథముఁ
కేలికో బైండు చేయించి క్రమముగఁ బంపఁబడును.) ఆ
పంపిన చందాదారులకు చాల లాభముండును. ఈ రః
గమనించి లాభముఁ బొందుఁడు.

4. చందాదారు లగువారు వెనుకటి గ్రంథము
యొక గ్రంథమునైనఁ గోరిరేని ప్రవేశరుసుము 0-4-0 ః
అల్లుకాక, తాముప్రవేశించిన పిమ్మటనుండి గ్రంథముల
గోరిరేని ప్రవేశరుసుము 0-8-0 మాత్రమే.

5. చందాదారు లగువారు వెనుకటి గ్రఁ
పుచ్చుకొనవలెనను. నిబంధన మెంతమాత్రమును లేన
కోరిరేని (కోరిన గ్రంథములఁ బట్టి) చౌకగా ని:
నూతన ప్రచురణము లెప్పటికప్పుడు తప్పక పుచ్చుకో

6. సం॥ చందా, రూ 6-0-0, ప్రవేశ రుసుము
మొదట వి. పి. తోనే రాబట్టుకొందుము. ప్రతిగ్రంథము
పోస్టు ద్వారా పంపుదుము. తప్పక అందితీఱును.

గ్రంథరచనా నియమములు.

1. Characterisation. 2. Development of
:ter. 3. New Ideas. 4. Historical Beauties. :
:ription of Nature and other varieties.

గమనింపుడు:- చందాదారులు ప్రతిగ్రంథముఁ
కొనుట తమకు విధియైయున్నది. పంపించిన
గ్రంథము నెంతమాత్రముఁద్రిప్పివేయరాదు. ప్రతి:
నకు ముందు ఇంటిపేరును ప్రచురింపబడును. ఇష్టము

వెంటనే మాకు దెలియఁజేయవలెను. త్రిప్పివేయక ప్రతిగ్రంథము పుచ్చుకొను చందాదారులు శాశ్వత చందాదారులు. అడ్వాన్సు పంపిన చందాదారులకు ఖర్చులుండవు.

బహుమానము.

వేగుఁజుక్క గ్రంథమాల

చందాదారులకు మాత్రమే.

ఆలోచింపుడు! నష్టమొందకుఁడు!! లాభమొందుఁడు!!

అయ్యా,

సంవత్సరము చందా అడ్వాన్సుగాఁ బంపినయెడల, ఈ క్రింద వివరించిన గ్రంథములలో మీరు కోరిన 1 గ్రంథముచితముగా ఒసంగఁబడును. ఇందువలన మీకు సంవత్సరమునకు 6 గ్రంథములకగు పోస్టేజీ కలిసివచ్చుటయే గాక, రూ 1 విలువగల ఒక గ్రంథము బహుమానముగాఁ బడయఁగలరు. సంవత్సరములో వెలువడు 6 గ్రంథములు రెండునెలలకొకటి చొప్పున క్రమముగ పంపుచుందుము.

రూ 6-0-0 అడ్వాన్సుగాఁ బంపినవారికి సం॥లో వెలువడు 6 గ్రంథములు దిట్టమగు రేపరు బైండు గలవి పంపుదుము.

ఈ క్రింది గ్రంథములలో నేదైనొక గ్రంథముఁ గోరినను బహుమానముగా ఒసంగబడును.

1. [illegible]ార్.
2. [illegible]దర్శనము.
3. దు[illegible].
4. వివాహ[illegible]వము.

5. మరణమందిరము. 6. మేవార్ పతనము.

7. ఉత్తమ వంచకుడు.

మురళీధ్వని

గమనింపుడు:—ఇతరులు 0-8-0 ప్రవేశ రుసుముతో చందా దారులై పైపరతుల పరికారము అడ్వాన్సుగా సం॥ చందా పంపిన యెడల ఈలాభముఁ బొందగలరు. ఈ నిర్ణయము కొంతకాలము పర్యంతమే. చందాదారులు త్వరపడుట లాభకరము.

భా॥ నరసింహశర్మ,
వేగుజుక్క గ్రంథమాల,
పూడిపెద్దివారి వీధి బరంపురం, (గంజాం జిల్లా.)

శ్రీ తులసీ రామాయణము.

(విక్రయమునకు సిద్ధముగ నున్నవి.)

బాలకాండము, (చిత్రపటశోభితము—మంచిప్రతి)	2—8—0
* అయోధ్యాకాండము—రెండు భాగములు.	1—8—0
* అరణ్య కాండము.	1—0—0
* కిష్కింధాకాండము.	0—12—0
* సుందర కాండము.	0—12—0
* మానసాగరము.	1—0—0
శుంభకర్ణవధ.	1—0—0

శ్రీరస్తు

శుభమస్తు. అవిఘ్నమస్తు.

శ్రీ శారదాంబాయైనమః

శృంగారసుధాసముద్ర పూర్ణచంద్రోదయము

శ్రీరమణీస్తనంబులను చెక్కుల నొక్కటనాల్గుచేతులం
గూరిమి హెచ్చగస్తురిని కోమల పత్రికలన్ రచించు ల
క్ష్మీరమణుండు నందనసమీహితరాజ్య చిరాయురిష్ట సం
భారములిచ్చి గుమ్మడపు పాపయనుం గృపతోడఁ బ్రోవుతన్.

చం॥ నలినదళాక్షుఁ డాత్మవదనంబునఁ గస్తురిచేత ముద్దుగాఁ
దిలకము దీర్పఁ గౌస్తుభపుఁ దేటలఁగన్గొని మెచ్చులీయఁగాఁ
బలుమరు గౌగిలించి హరిభావము రంజిలఁజేయు లక్ష్మి స
త్ఫలదత బ్రోచు గుమ్మడపుపాపయకున్ బహుభాగ్యమిచ్చుచున్.

చం॥ సతతము నాభిజాతుఁడయి సార్వజనీన విశుద్ధవార్త కై
శ్రుతులరచించి ఛాందసతశోభిలియున్ చతురాస్యుఁడౌటవా)
కృతియననొప్పు పద్మజుఁడ భంగకళాచణ బుద్ధినిచ్చి భూ
పతిమణియైన గుమ్మడపు పాపయనుంగృపతోడఁ బ్రోవుతన్.

చం॥ తనపతి మేనికుందనపుఁ దళ్కులపైఁ దనమేని వజ్రపుం
నునుపు(సొబంగుహంగును)గనుంగొననెంచి, వినోద వైఖరిన్
వనజజు గౌగిటం బెనచు వాణి సదుక్తి నిరుక్తి యుక్తి గుం
భనములనిచ్చి గుమ్మడపు పాపయనుం గృపతోడ బ్రోవుతన్.

చం॥ శివతనవామభాగమున జెల్వువహించిన కారణంబునన్
శివుఁడను భవ్యనామము ప్రసిద్ధముగా దనకొప్పియుండగా
ననఘన సార(హీరసుర నాగ) శరీరవిలాసభాసియా
భవుఁడు జయంబు గుమ్మడపు పాపయకున్ గృపతోడ నిచ్చుతన్

చం॥ తనదు శివాభిధాన (ఘనతన్ మృదుహాసవిభూషణాంకలన్)
జననుత చిత్రధోరణిని శంకరు సౌమ్యమునొందఁ జేయుచున్
దనరు భవాని నిత్యసుఖదంతిరథాశ్వయథేష్టవాంఛలన్
పనివడియిచ్చి గుమ్మడపు పాపయనుం గృపతోడ బ్రోవుతన్.

చం॥ ప్రణుతజనావళీ కృతినిబంధన విఘ్నతమశ్ఛటా నభో
మణి, శివలోచనభ్రమర మంజులనీరజమే మహాత్ముఁడా
గణపతి మామకీనకృతి కన్యకకుం గృపతో నిరంతరా
యణాసువచోవిలాస లస దద్భుతపాండితినిచ్చుఁ గావుతన్.

చం॥ హరిపదచారి రాజనుచు నందరు తన్నుతింపుచుండగా
హరిపదచారిచిత్తుఁడయి యాత్మఁ గృతార్థతనొంద జేయుచున్
హరిహయునిన్ జయించిన మహాత్ముఁడు తాస్వదుభోగ భాగ్యముల్
పరహృతిశక్తి గుమ్మడపు పాపయకున్ గృపజేయుగావుతన్.

శా॥ శ్రీమద్రామపదారవింద భజనాచిత్తుండు లంకాపురీ
హేమోచ్చైస్తనసౌధగోపుర (గృహోహితాగ్నిసకృద్దోర్బల)
శ్రీహనుంతుండసిలాత్మజుండు విజయ శ్రీదాయియై బ్రోవుత
భామామన్మథరూపు గుమ్మడపు పాపయ్యప్రభుగారిమాశిన్

సీ॥ కావ్యగర్భంబున గాయత్రివర్ణముల్
కుదిరించె నేమాని కుంజరుండు
సకలోప నిషదర్థ సారకృష్ణాలాప
పద్యముల్ కృతిసే తపస్వి చెప్పె
శైలజా వరలబ్ధ సర్వభాషాకావ్య
నిర్మాణ మొనరించి (వెగడెనెవండు)
సకల విద్వత్సమాజము మెచ్చగానలం
కారనిర్మాణ మే కవి ఘటించె

గీ॥ నట్టి వాల్మీకి బాదరాయణ మునీంద్రి
కాళిదాసాది దండి సత్కవులపాద
పద్మములగూర్చి వందారు భావమొంది
యాంధ్రకవిచంద్రులనుమ్రొక్కి యభినుతింతు.

కం॥ నన్నయభట్టారక ముఖ
సన్నుత సుకవిత్రయాంఘ్రి జలజంబులకున్
సన్నుతులు జేసి శ్రీనా
థోన్నత కవిచంద్రమసు మృదూక్తులందలంతున్.

ఉ॥ పన్నగ సార్వభౌమ పరిభాషిత భాష్యపరి (స్ఫుటార్థ) వి
ద్వన్నుతవాగ్గుళికు, బహుధా పరిశీలితకావ్యనాటకా
భ్యున్నత సాహితీనవరసోజ్జ్వల (బాధురసత్ప్రబంధు శ్రీ)
చెన్నురి రామచంద్రకవి శేఖరు మజ్జనకుందలంచెదన్.

కం॥ గురులఘు జాత్యుపజాతుల
నెఱుగక భాషాంతరాదు లెనసిన కవితల్
పరికింపలేని కుకవుల
సరసులు గణితింప రార్యసభలన్ మిగులన్.

కం॥ అని యిష్టదేవతా వం
దనముం, బ్రాచీనకవి పదద్వతయుశ్లా
ఘనమున్ (కాకవి) జనని
దనముంగావించియున్న తదవసరమునన్.

సీ॥ తన మనోహారమూర్తి తననుతేజస్స్ఫూర్తి
రాజహంసలను నిరాకరింపఁ
దన ధీరతాహేల తన పరాక్రమలీల
యల గిరీశుల గర్వ మణచిపుచ్చ
దన శేముషీవృత్తి తన భోగసంపత్తి
కుండలీంద్రుల నటుండుండుమనఁగ
తన ధనుశ్చండిమ తన దయాశౌండిమ
భార్గవరాములఁ బరిహాసింప

గీ॥ ధీర జయ పటుపటహ భాంకార నీర
దారవాసారవారితాదార్క్ష పగాధ
భిద్విషద్రాజహంసుండు వితరణాస్వ
భావుఁడైన గుమ్మడపు పాపయ్యనృపతి.

వొడియుఁ జాడతరదోర్దండ మండితమండలాగ్ర ఖండిత ఖండూయమానారి మండలేశ్వరుండును, కుండలీశ్వరడిండీర పుండరీకాఖండలవేదండ వేదండారి తార హీరపటీర, నీహారము దారహిండమాన, మాననీయకీర్తి కర్పూర కరండాయిత బ్రహ్మాండ భాండమండలుండును, మండలీకృతకాండాసన ప్రకాండకాండ, ఖండితారాతి ధనంజయుండును, జయలక్ష్మీసమాసాదిత మహార్ఘ వస్తునిచయసంభరితశాత కుంభస్తంభదేదీప్యమాన నిజనివాసుండును, వాసవసమభోగా భోగుండును, భోగినీ భాగధేయానవహుండును, తారారాజామరభూమిజ సమానవైనందిన దాన ధారాప్రవాహమహుండును, మహనీయనిరతాన్నదాన, భూదాన గోదాన, కన్యాదాన, హిరణ్యదానాది షోడశమహాదాన ధుర్గీణుండును, పద్మనాయకవంశపయః పారావార సుధాకరుండును, గుమ్మడపు గృహాభిధానుండును, గుళ్లపాటి పురవరాధీశ్వరుండును మారుట్లగోత్ర పవిత్రుండును, జగన్నప్రభుమణికుమార శేఖరుండును కిచ్చమ్మ గర్భశుక్తిముక్తామణియగు పాపయ్య నరనాయక శిరోమణి యొక్క నామ సకల జనాభీష్ట సంధాయక పరిప్లుత జగదంహుండగు, మట్టపల్లి శ్రీనృసింహుసన్నిధిమంటపంబున

జీవబ్రహ్మ భేదాభేదోపన్యాస సారోపనిషదు దంతులగు వేదాంతులును, తత్తదధికరణ వాక్యవిచారసర్వంకషవచో మీమాంసకులగు మీమాంసకులును, సప్తషోడశ పదార్థ నిర్ధారణ కర్కశులగు తార్కికులును, సుప్తిఙంత ప్రత్యయప్రకృతి వివేచనాచణులగు వైయ్యాకరణులును, సాంఖ్యయోగగజహాయ రత్నశాస్త్రజ్ఞులును, త్రియీవర్ణ క్రమ జటాఘనావధాన ప్రదీపకులగు నధ్యాపకులును,సకల విద్యాసారసవనహంసులగు, విద్వాంసులును, సకల భాషాకలితంభావులగు సత్కవులును, భారత ప్రముఖేతిహాసకథాధురీణులగు పౌరాణికులును, సకలరాజన్య బిరుద గద్యపద్యప్రబంధ (పఠనజనితసంతోషసంస్తూ)య మాన బుధులగు వందిమాగధులును, స్వరనిర్ణయ (నాయకులగు) గాయకులును, మృదువచన ప్రహసన సంపాదకులగు పరిహాసకులును, వందితసామాజికులగు వాంశిక మారజికులును, చతురోపాయ స్వతంత్రులగు మంత్రులును, షాడ్గుణ్యోదారులగు రాయబారులును, విజయోద్భటులగు భటులును, జగన్మోహనసిజవిలాస మోహిత మనః పల్లవద్రష్టలగు, వారపల్లవోష్ఠులును, స్వస్వ కార్య ధుర్యతందనర, బంధుమిత్రాది జనసమేతుండై సమున్నతోచిత కనకాసనంబునం గూర్చుండి, చిరంతన పుణ్యశ్లోకచరిత్ర శ్రవణ ప్రసంగసంగతాంతరంగుండైన కతంబున

మ॥ ననుశ్రీనాథ పదారవిందయుగవందారు స్వభావున్ జిరం
తన విద్వన్మణి భవ్యకావ్యరచనా నానాచమత్కార భో

ధనధారేయు, నవీనచిత్ర కవితాధాటీ నిరాఘాట వ
ర్ణన మాధుర్యవచోధురంధరుని, భారద్వాజ గోత్రోద్భవుఁ

గీ॥ పిలువ నంపించి గౌరవ ప్రీతి వినతి
దనరఁదన కేల నాదుహస్తంబుఁబట్టి
లేనగవుతోడ మేలి బాలీసుఁ జేరి
కూరుచుండఁగ నియమించి కుతుక మొనయ.

కం॥ ననుఁగని కనుగొనలం
దనుపమ కరుణారసామృతౌఘ మొనయ ని
ట్లనియె మృదుమధుర వాగ్ఝో
రణి సభ్యస్వాంతములను రంజిలఁజేయన్.

గీ॥ తరుతటాకాది సప్త సంతానములను
పతికి నాచంద్రతారార్క భవ్యకీర్తి
నిలుపు సత్కృతి, యనుచు మనీషివరుల
వలన విందుము (సకల కావ్యముల యందు.)

కం॥ అదిగాన నాదుమనమున
మృదుమధురవచోవిలాస మేసుర రచనా
స్పదకృతి మీవలనంగొనఁ
గుదురుకొనెన్ బుద్ధి యిట్టి కోర్కె ఫలింపన్.

ఉ॥ చెన్నురి శోభనాద్రికవి సింహము చిత్రకవిత్వధోరణీ
సన్నుతవాక్య వైఖరికి సజ్జనవర్యులు పిచ్చలింప స

పన్న నవీనసత్కథ ప్రబంధముగా రచియించి ధాత్రిలో
వన్నియ కెక్కనంకిత మవశ్యముగా నొనరింపు మింపుగన్.

గీ॥ సుకవి కంఠీరవుఁడవు ప్రవి శుద్ధమతివి
ఘన మద్రాస్థాన పండితాఖండలుఁడవు
సకల రాజన్యమాన్య, విశాలకీర్తి
శోభనుఁడవీవె, చెన్నూరి శోభనాద్రి.

కం॥ చాటువచోధాటీ పరి
పాటిత నవకృతి ప్రధాన భాషణసుమణీ
పేటీముఖ, నీకెనయగు
మేటి కవీశ్వరులు గలరె మేదినియందున్.

ఉ॥ నీ జనకుండు పూర్వమవనీపతి సత్సభలందు ప్రౌఢిమ
భ్రాజితుఁడై పురాణకవి రాజులసామ్యమునంది, నందితో
ర్వ్యాజ నవప్రబంధములు వన్నియ కెక్కఁగఁ జెప్పి యొప్పె శ్రీ
రాజిల రామచంద్రకవి, రాజిత సత్కనకాభిషిక్తుఁడై.

కం॥ ఆ రామచంద్రకవి కం
ఠీరవసుతుఁడవు వచఃపటిష్ఠ కవిత్వ
శ్రీరంజిత విద్యా(దు
ర్వారుండవు) శోభనాద్రివరకవిచంద్రా.

గీ॥ రసములందెల్ల శృంగార రసముమేటి
అని వచింతురు కవివరు లఖిలకృతుల

గాన శృంగార రసముపరిధానమగుచు
బరగునట్లు విచిత్ర పరిబాధ మొందు.

కం॥ విరచింపవలయుం బండిత
వరులెల్లరు శాస్త్రసిద్ధవాక్యఘటనకున్
గురుముద మొందగం గవితా
సరణికి నుభయ కవిచంద్ర సంఘము మెచ్చన్.

కం॥ శ్రీవిలసిల్లగ మద్వాం
శావళి తత్కృతికి మొదల నంచన్మృదువా
చావైఖరి ఘటియింపుము
కోవిదు లౌనన మేలుకూర్చెడిరీతిన్.

వ॥ అని యిట్లు సబహుమానంబుగా జాంబూనదాంబరాభరణ పూర్వక కర్పూరతాంబూలంబొసంగిన నేనును నానంద కందళిత హృదయారవిందుండనగుచుం గృతగృహాప్రవేశనుండనై మంగళ స్నానాలంకార పూర్వకంబుగా శుభముహూర్తంబున వాగ్దేవ తార్చనంబుసేసి ప్రారబ్ధమాన మాననీయంబగు మత్కృతి కన్యా మణికి నాయకరత్నంబగు నొప్పు గుమ్మడిపాపయ్య ప్రభుశిఖామణి వంశావతారంబభి వర్ణించెద.

చ॥ సకల బుధాళి సేవ్యమయి సంస్తవనీయ గుణాద్భుతంబునై
యకలుషమై (సమస్త) భువనాప్త రమాకర శోభితంబునై
(ప్రకటిత విక్రమంబయిన) పంకజనాభుని పాదపద్మజ
న్యకృతిచతుర్థవర్ణము తదంఘ్రిపయోజములట్లు చెల్వగున్.

కం॥ ఆచరణ జాతవర్ణం
బాచారవిశేష భాసిమై త్రివిధంబై
వేచెలువొందును సుగుణ
శ్రీచయమున వెలను కమ్మ రెడ్లను పేరన్.

కం॥ ఆ వెలమ కులమునను తే
జో విలసితుఁడభ్యుదయ విశోభిత చక్రుం
డావిర్భవించె సూర్యుఁడు
నా విశ్వాప్తుండు పద్మనాయకుఁడెలమిన్.

గీ॥ పద్మనాయకవంశ సంభవులుగాన
నవని వెలములు పద్మనాయకులటంచు
మించి రంచిత శౌర్యప్రపంచమహిమ
విబుధ జేగీయమానమై వెలయుచుండ.

గీ॥ పద్మసంఖ్యాతిరిపుల నచ్ఛద్మశౌర్య
ధైర్యగాంభీర్య చాతుర్యధుర్యులగుచు
పరిభవమునొందజేసిన ప్రౌఢి వెలమ
లవని వెలసిరి పద్మనాయకులనంగ.

గీ॥ పద్మసంఖ్యాకధనము సత్పండితులకు
సుకవిగాయక ముఖ్యయాచకులనొందు
జేసినందున వెలములు భాసురముగ
నవని వెలసిరి పద్మనాయకులనంగ.

కం॥ ఆపద్మ నాయకాన్వయ
దీపకుఁడై గుమ్మడపు విదితవంశాయుక్
శ్రీపతిపదాబ్జ భక్తుఁడు
పాపన్న జనియించె సకల భాగ్యాంపగుచున్.

శా॥ ధాత్రీదేవ(పవిత్రపాదకమలద్వంద్వా)ర్చనాబుద్ధి యా
రత్రాణాన్వహదానతోషిత కవీంద్ర ద్విట్ప్రకాండుండునై
గోత్రేంద్రప్రతిమానధైర్యుఁడుత్తమాగోత్రుండుభూమీసలిన్
పాత్రస్తుత్యగుణుండు గుమ్మడపు పాపన్న ప్రభుండొప్పుగన్.

సీ॥ ద్విజరాజ భావంబు నిజముగా నొనరించి
దోషాకరత్వంబు దొలగఁజేయు
ఈశశేఖర ధర్మమేపారఁగాంచియు
మిత్రోదయగ్లాని మేకొనండు
సాధువందిత కళాసాహిత్యము భజించి
గురుసాపరాధత దొరయనీఁడు
విష్ణుపదాసక్తి వెలయింపఁబూనియు
నెఱి నిశాటత్వంబు దొరలనీఁడు

గీ॥ వినుతమగు గుమ్మడపు వంశమనుపయోధి
జనన మొందిన పాపన్న జనవరుండు
చిత్రముగఁ జంద్రధర్మా వశిష్టశిష్ట
సరణిఁ గొప్పియు భూపాల చంద్రుఁడయ్యె.

మ॥ భవశౌర్యోన్నతుఁడైన గుమ్మడపు పాపన్న ప్రభుండాజిలోఁ
పవితుల్యాసిధరించి శాత్రవులఁ దున్మింపంబూన, వారత్తఱిం
గపులో హాయనుచున్ వచించుగతివిఖ్యాతిన్ వారిస్తోత్రమా
హావభీతిన్ భజియింపఁదత్పురము లాహానిల్చెఁజిత్రంబుగన్.

చం॥ ఘనతర శౌర్యశాలియనగా ధరణీపతి చెన్నుమీరె పా
వనవనకీర్తిహారుఁడయి భవ్యగుణోన్నతుఁడైఁ సమస్త భూ
జనములు తన్ను సంతతము సన్నుతిఁ జేయఁగ నీతిశాస్త్ర బో
ధనమహనీయ ధర్మమున ధారుణి యేలుచు భాగ్యవంతుఁడై.

గీ॥ ప్రజలు జేజేయటంచు సంపదలఁబొదల
ధర్మమార్గంబుఁదప్పక తానువారి
వలన ధనమార్జనము జేసి వనతటాక
దేవతాలయసంస్థావిధిద్విజాతి
పరిణయంబులుజేసెఁ బాపన్న మిగుల.

సీ॥ భవ్యసుధర్మాధి పత్యంబు గొనుటచే
నీభోగమహనీయుఁ డింద్రు(ఁడనుచు)
లలిసర్వమంగళాలయశాలి గావున
నీభాగ్యసంపన్ను డీశు(ఁడనుచు)
చక్రిసారస వి(కసనధా)మఁడౌటచే
నీలోకబాంధవుండినుఁడో యనుచు
(నిర్వక్రవిక్రమధూర్వహుండౌటచే
(నీ చక్రవర్తిలక్ష్మీశుఁడనుచుఁ)

సీ॥ విబుధ కవిరాజ శాత్రవవితతి యెంచ
గుణసముద్రుండు మారుట్ల గోత్రమహితుం
డవని పతులకు మేటియై యవని జెలగ
పుణ్య చరితుండు పాపన్న భూధవుండు.

సీ॥ పుండరీకాక్షునకు, రమాభూము లట్ల
గుమ్మడపు పాపన ప్రభు కుంజరునకు
భార్యలిరువురుగలరు సంపన్న శీలు
రైన చెన్నమ్మ వెంగమ్మయనెడు వారు.

సీ॥ దేవబుధగురుజన భూమిదేవతలకు
పూజలొనరింపుచును బహుపుణ్యాలగుచు
మగనికిం బ్రియంబు సేయుచు మహిమ వెలసి
రవనిం జెన్నమ్మ వెంగమ్మ లనెడు సతులు.

వ॥ పురంధ్రిమణియగు మల్లమ్మయు వితరణ రణపాండిత్య సనాథుండగు జగన్నాథుండును భక్తియుక్తయగు తిరుమలమ్మయును

కం॥ సన్నుత సద్గుణుఁడౌ పా
పన్న ధరాధీశుఁడగ్ర భార్యామణియౌ
చెన్నమ్మయందు సంతా
నోన్నతిం గనియె న్బుధమహోదయుఁడగుచున్.

వీ రెవ్వరనిన

కం॥ ఆసేతు హిమాచల మ
ధ్యాసీనావని ధరావరాగ్రిణియగుచున్
భాసిల్లె జగన్నాథుఁడు
వాసవసను భోగభాగ్యవంతుండగుచున్.

సీ॥ అర్కమండల సమానాతి తేజుండయి
యర్కమండల సమానాతికీర్తి
చంద్రాచల విలసత్సార ధైర్యుండయి
చందాద్రిచల విలసత్సారకుండు
మాధవసంకాశ మహితవిశాలుఁడై
మాధవసంకాశ మహితదయుఁడు
పవమానసందన పటుభక్తి శాలియై
పవమాన నందన పటుబలుండు

గీ॥ వాక్పతి సమాన నీతి సర్వాంకషుండు
వాక్పతిసమాన శేముషీవంతుఁడౌర
గుమ్మడపు పావనప్రభు కూర్మితనయుఁ
డైన జగ్గన యొప్పెనిత్యంబు ధరణి.

ఉ॥ రంజిలె ధాత్రి గుమ్మడపు రమ్యకులీనుఁడు జగ్గనాఖ్యుఁడా
కంజభవాంగనాహాలిమృగాంకవృషాంక వృషాహినాయకా
రంజితతారహార మృగరాజ హిమాచలకీర్తి వల్లికా
పుంజ ఘుమంఘుమంఘుమిత భూరి హరిత్తరుణీక చాళియై.

సీ॥ కంబుతో పుండరీకంబుతో పృథుతార
కంబుతో నవమౌక్తికంబుతోడ
భవునితో పురుహూతభవునితో రేణుకా
భవునితో నగ్నిసంభవునితోడ
కంతుతో రోహిణీకాంతుతో నంభోజ
కాంతుతోఁ జాచద్వసంతుతోడ
గురునితో దైతేయగురునితో గీర్వఘూ
వరునితో గూఢపాద్వరునితోడ

గీ॥ కీర్తి బాహుపరాక్రమమూర్తి రాను
ణీయక మనీషలాగి చెల్మి నెఱపుచుండ
మహి మహావీరుఁడై యొప్పు మహిమమీఱ
గుమ్మడపు జగ్గన ప్రభుకుంజరుండు.

చం॥ సమరకిరీటి యాతఁడన జగ్గనృపాలుఁడు నచ్యుతాప్తుఁడై
విమత గురు ప్రవీరులను వీఁకనుదాఁకగభీష్ముడంచ ప
్రభమనువికర్ణశల్యముఖ బాంధవసైంధవయుక్తి శాత్రవుల్
మముదయజూచుతాతయన మైత్రివిహీనులఁబ్రోచు సత్కృపన్

చం॥ సమర ధరిత్రి గుమ్మడపు జగ్గనృపాలుని ఖడ్గధార చే
విమతులు దెళ్లి విష్ణుపద వీధిసిదాటి యనంతరత్నభే
దము నొనరించిమించి హరిధామముఁ జేరియు వారుణీ మనో
రమసుఖపాన సౌఖ్యముల రంజిలుచుండురు చిత్రమెంచినన్.

సీ॥ మెచ్చఁడెవ్వారికైన మెచ్చెనా యల సదా
శివురీతి నిష్టార్థసిద్ధులొసఁగు
ఆడఁడెంతటికైన నాడెనా యల హరి
శ్చంద్రుభంగిని సత్యసంధుఁడగును
వ్రాయఁడెంతటికైన వ్రాసెనా యాదిమ
బ్రహ్మచాడ్పునయదార్థంబె వ్రాయు
చూడఁడెంతటికైన చూచెనా కమలాక్షు
వలెఁదనయంతటివానిఁ జేయు

గీ॥ భళిరె యీతనితో సాటిగలరె శత్రు
వీరవేశ్యాభుజంగుఁడు వెలసెననుచు
నవని సరసులు వినుతింప నలరుచుండు
గుమ్మడపు జగ్గన ప్రభుకుంజరుండు.

చం॥ జననుతుఁడైన గుమ్మడపు జగ్గనృపాలుఁడు రాజశేఖరుం
డనఁదగి పూర్ణపౌరుషమునందెను. లోకపతిత్వమూనియున్
ఘనతరసాభిజాత్యమును గాంచెను సత్పురుషోత్తమత్వముం
గని, సతతంబుఁ బుణ్యజనకారుణికత్వముఁబూనుఁజిత్రమే.

శా॥ సాహోదారుఁడు ధైర్యశాలి మృదువాచావైఖరీదక్షుఁడం
భోరాశిప్రతిమానసత్కృపుఁడు నంభోజాక్షసద్భక్తుఁడున్
ధీరోదాత్తవతంసుఁడీతఁడనధాత్రిన్ సభ్యులోహాయనం
గా రాజిల్లెను మేటి గుమ్మడపు జగ్గన్న ప్రభుందుర్వరన్.

సీ॥ బంధుదాయాద మిత్రసౌభాగ్యవృద్ధి
కాగకుండయి యాచకకల్పకమయి
కామినీ దృక్చకోర రాకామృగాంకుఁ
డయి ధరిత్రిని జగ్గన్న యలరుచుండె.

కం॥ నిరతము దేవబ్రాహ్మణ
గురుబుధకవివంద్యముఖ్యకోటుల ధనధా
న్యరుచిర కనకాంబరముల
నరయుచు రక్షించు జగ్గనాహ్వయుఁ డెలమిన్.

కం॥ ఆజగపతి పతిరత్నం
బౌ జగ్గన్నకు ప్రియాంగ నాగరిణి సుగుణ
భ్రాజిత కిచ్చమ్మయనన్
రాజిలు పతిభక్తి యుక్త రమణీమణియై.

గీ॥ మహితుఁడైనట్టి జగ్గన్నమాన్యరీతి
ననఘుడైనట్టి కిచ్చమ్మ యందపత్య
ఫలము జెందెను మువ్వుర నలఘుమతుల
సుగుణ సౌభాగ్య ధౌరేయ శుభ చరితుల.

వ॥ వారెవ్వరనిన

గీ॥ సుగుణ ఖనియైన పాపమ్మ శుభ చరితయు
భవ్య సత్కీర్తియైన పాపయ్యనృపుఁడు
ననఘ సౌందర్య విజితస్మరామృతాంశుఁ
డైన వెంకటరాయభూజాని వరాళి.

కం॥ ఆపాపయ్య ప్రభుఁడు ధ
రాపతితిలకుఁడు భూరిరణవితరణ సం
తాపిత తోషిత వైర్యవ
నీప వనీపకుఁడు వాని నేర్తురె పొగడన్.

సీ॥ ఆది భిక్షుత్వ భూతాధిపత్యంబుల
నంది దిగంబరుఁడైన శివుఁడు
సత్రిభావారణాద్విజత్వముల్ గని ఖగ
భావ మొందిన పద్మబాంధవుండు
చక్రిరిమై మిత్రసంపత్తి నోర్వక
దోషాకరుండైన తోయజారి
జాతిహైన్యపలాశ సామనస్యములొంది
మధుపసంతోషియా మాధవుండు

గీ॥ ఆద్యలోకేశ సాక్ష్యమృతాంశవిప్ర
రాజ సచ్ఛక్రిసఖ దోషరహిత సుకవి
విబుధగణయుత పాపయ్య విశ్వ విభుని
భాగ్య తేజస్వితా కాంతి పరమదాన
కలన శివహరి శశిచైత్రు లలరఁజోఁడె.

ఉ॥ చిత్రము గుమ్మడంపు కులశేఖర పాపయ శౌర్యధుర్య ! నీ
శాత్రవకోటి తాము పురసంతతులన్ విడిపోయియున్ వడిన్
మిత్రవిభేదనం బపరిమేయము ఖగాకృతిఁ జేసి స్వస్థలిం
గోత్రమునాజ్ఞ దివ్యసతి గూహనకేళులఁ దేలియుంకుటల్.

మ॥ ప్రకృతి ప్రత్యయరీతి వృద్ధిగుణ పుంభావక్రియాకారక
ప్రకటస్థాన విధానధోరణి, విసర్గస్థాన లాభాభిదా
యక సూత్రంబులు సిద్ధవిగ్రహము లుద్యద్వృత్తి యుంగల్గి భ
వ్యకళాభూషుడు శబ్దశాస్త్రముగతిన్ పాపయ్య యొప్పెన్ ధరన్

సీ॥ అంగసౌష్టవమున హరిసూనుడనవచ్చు
నతిధనుఃపాండితి నట్టివాడు
అతిదాన ధుర్యత హరిసూనుడనవచ్చు
నతిధర్మ నిర్ణీతి నట్టివాడు
నతిభుజాబలశక్తి హరిసూనుడనవచ్చు
హరిపదాంబుజభక్తి నట్టివాడు
నతిదయాసంపత్తి హరిసూనుడనవచ్చు
నతిబుద్ధివిశదత నట్టివాడు

గీ॥ నృపతిమాత్రుండె బిరుదమన్నియ విభాళ
మన్నెహంవీర కుమతిదుర్వృత్తశత్రు
మన్నెవేశ్యాభుజంగుడై మహిని వెలయు
గుమ్మడపు పాపయప్రభు కుంజరుండు.

మ॥ కరపద్మంబులు మత్స్యవత్సరేఖల భాగ్యంబున్ గనన్ మోమున
న్మిరహింగుంతల లక్ష్మి నేలుకొన వాగ్వైత్మంబు గాడపాసిన
స్మరుచిన్ గెల్వగ, ధర్మవర్తనము కర్ణాటస్థితిం గూర్ప ని
స్థిరం బాపయ్య యనేక దేశములకుం జిత్రంబుగా రాజగున్.

సీ॥ ఈతఁడేనా రిపుక్ష్మాతలాధీశ జీ
మూత జంఝూవాత హేతికరుఁడు
ఈతఁడేనా దిశాయాత విద్వద్వ్రాత
గీతవస్తు ప్రదానాతిచరణుఁ
ఈతఁడేనా కమ్రకాతరాక్షి దృగ
జ్ఞాత నూతన రవిద్యోతనుండు
ఈతఁడేనా తోయ జాతలోచననాభి
జాతవంశ పదాంబుజాతభక్తుఁ

గీ॥ ఈతఁడేనా సునీతి మార్గేష్టబుద్ధి
ఈతఁడేనా విశుద్ధ సమిద్ధ కీర్తి
ఈతఁడేనా జగన్నాథ భూతలేంద్రు
నందనుండైన పాపయ నరవరుండు.

సీ॥ ఉగ్రసేనాపాలి తోర్వీతలుండయి
బలభద్రసాహాయ్య పటిమఁ బెంపు
దనరి, ప్రద్యుమ్నాది దాయాదులనుగూడి
యనిరుద్ధ బాణ జయంబునొంది
ప్రీతి కుచేలదారిద్ర్యసంహర్తయై
యక్రూర మహిత సఖ్యంబు నెఱపి
శౌరి మధురాభిఖ్య పురభూషణంబునై
పురరక్షణక్రియాపరతఁ జెంది

గీ॥ విదిత విశ్వాస కృతియెల్ల కుదురుపరచి
సతత వసుదేవ సమ్మోదాచరణుఁడగుచుఁ
కృష్ణుకరుణను గోపాల కృష్ణురీతి
ధరణి నొప్పారె పాపయ్య ధరణీధవుఁడు.

గీ॥ బడుగు బాపల బుడుతల పడుగులెన్ని
యేని సేయించుఁ దగునిది, యింకనొకటి
వడుగులకుఁజాల పెండ్లిండ్లు పుడమి నొసర
సేయుట తలంచిచూచిన చిత్రమయ్యె.

సీ॥ ఉత్సన్న దేవాల యోత్సవంబులు భిన్న
పద్మాకరసమూహ బంధనంబు
దారిద్ర్య పరిభూదాన గోదాన క
న్యాదానవర్షాశన ప్రధాన
నిర్మాణపాలన నిరతాన్నదాన య
థార్థ వాచావక్తృతావిలాస
మతిధర్మశీల దాయాదిబాంధవ మిత్ర
వర్గసౌభాగ్య నిర్వక్రబుద్ధి
గీ॥ గలిగి, రాజన్యమాన్య నిష్కంట కాగ్ర్య
రాజ్యసామ్రాజ్యపూజ్యత్వ ధన్యుఁడగుచు
ధరణినొప్పెను పాపయ్య ధరణి ధవుఁడు
(అహహా! భూలోక దేవేంద్రుఁడని నుతింప.)

కం॥ ఆ పాపయ్య సహోదరుఁ
డై పొలుపువహించినట్టి, యనఘుని సుగుణ
శ్రీపతి వెంకటరాయుని
నా పద్మోద్భవునకైన నలవియెబొగడన్.

చం॥ జనులకభీష్ట మిచ్చు ననిశంబునుకానుకలిచ్చి నేర్పునన్
తను ప్రజలెల్ల గొల్వగను దానమహోత్సవశాలియయ్యెభూ
రినవ ధరామరాకలన రెండవ వెంకటరాయుఁడోయనన్
వినుతికి నెక్కె గుమ్మడపు వెంకటరాయుఁడు దేవమాన్యుఁడై

చం॥ విలసిత సుందరాంగుఁడతి విశ్రుతకీర్తి విభూషణుండు దో
ర్లలిత పరాక్రమోజ్వలుఁడు రాజితదాన కళావిశారదుం
డలఘువచో విలాసమహదద్భుత నైపుణసన్నుతార్యుఁడున్-
వెలసె ధరిత్రి గుమ్మడపు వెంకటరాయుఁడు భాగ్యవంతుఁడై.

కం॥ ఆవేంకటరాయుఁడు హృద
యావిర్భూత ప్రమోద మతిశయమొందన్
గావింపగఁ బాపయ్య ధ
రావరుఁ డానందమొంది రంజిల్లు ధరన్.

కం॥ రాజన్యవతంసుండన
రాజిలు పాపయ్య భార్య రమణీ రత్నం
బీ జగతినొప్పు సుగుణ
భ్రాజిత యచ్చమ్మకాంత భూవిలసితయై.

సీ॥ పరమ పాతివ్రత్య భవ్యగుణంబున
నల యరుంధతి సాటి యనఁగవచ్చుఁ
పతిభాగ్య సంధాన బంధురయుక్తిచే
నంభోధికన్య జోడనఁగవచ్చుఁ
ప్రియసర్వమంగళాభిఖ్యాభిదానత
నద్రీంద్రతనయ యీడనఁగవచ్చుఁ
సౌందర్యధుర్యతా సాహిత్య సంపత్తి
నంగజాంగన యుద్ది యనఁగవచ్చుఁ
గీ॥ అనుచు జగతీఁబురంధ్రులు వినుతిసేయఁ
జెలఁగు నచ్చమ్మ యనుప్రేయసీలలామఁ
గలిసి పాపయ్య యానందకలననలరి
సుగుణ సంతానశాలియై సొంపుఁగాంచు
శా॥ శ్రీసత్యవ్రత సత్కృపా విలసన శ్రీవర్ధితానేకరా
జ్యాపారద్విరదాశ్వ వీర భట దివ్యత్పుత్ర పౌత్రప్రవా
చాపాండిత్యచిరాయురుజ్జ్వలయశఃసంపత్తిఁ బాపయ్య స
ద్వ్యాపారోన్నతివృద్ధిఁబొందుధరలోనాచంద్రతారార్కమున్

—షష్ఠ్యంతములు—

కం॥ ఏతాదృశగుణ సుమణిస
మేతునకున్ బాహుబల (సమృద్ధ విరోధా)
యాత(ద్విణ్ణప్రపరితాప)
కాతరతారహిత శాతకార్త్స్వయునకున్.

కం॥ చండభుజాదండ లస
త్కాండాసన(కాండకాండద వినిర్యత్ స)
త్కాండాళి కాండ (మండల
దండిత రిపుకాండగర్వ దవదహనునకున్.)

కం॥ వితరణరణ పోషిత శో
షితసువసీ పావనీ సింహునకు యశో
వితతలసన్మౌక్తిక భూ
షితదిక్కాంతా లలామ సీమంతునకున్.

కం॥ ధాటీ ఢాక్కా కన్నిజ
ఘోటీఖురపుటనిశాతకోటీ బహుధా
పాటిత భూమిపరాగో
చ్చాటిత విద్విణ్మహీశ సముదాయునకున్.

కం॥ నిరతాన్నదాన కలనా
పరతాతంత్ర్య మానభాసురకీర్తి
స్ఫురణునకుం బ్రజాక్షేమం
కరునకుం బాపయ్యరాజ కందర్పునకున్.

వ॥ అంకితంబుగా నాయొనర్పంబూనిన శృంగారసుధాసముద్ర పూర్ణచంద్రోదయంబను మహాప్రబంధమునకుం గథాక్రమం బెట్టిదనిన.

కథా ప్రారంభము.

కం॥ శ్రీరమణీమణి సుకటా
క్షారూఢ బుధేంద్రనుత మహారాజ్య రమో
దార (యశస్స్ఫురిత కకు
ప్పారా గుమ్మడంపు పాపయ్యనృపా.

గీ॥ వెలయుఁ గనకనగోత్త రోర్వీతలమునను
రమ్య పాంచాల దేశాంతరమున మిత్రి
పాలితంబగు లక్ష్మీ నివాసపురము
భువన భక్తాళి సేవితాంభోజమనగ.

చం॥ లలనలు చంద్రశాలల విలాసపుఁ గూటమిగొండ్లిపల్కుఁ గ
ల్వల చెలిడాయ, నీవు సరివత్తువు మాముఖలక్ష్మికంచు లో
కులు గణుతింతురింతయన కూడునె యోడితివంచుఁగాటుకన్
నిలిపిరి ముద్ర; దాన శశి నీలిమనొందెను వేరగల్గునే.

చం॥ పురినవవజ్రసౌధముల ముగ్ధలు రాత్రిలఁ గేళిసల్పి బం
ధరతి విభిన్నహారములఁ దాముపయింటలఁ జక్కఁ జేయగాఁ
దొరగిన మౌక్తికంబులని దోయిటనెత్తగఁ జూతు రుజ్వలో
పరిమణి బింబితాక్షముల (ప్రౌఢసఖుల్ తముఁజూచి నవ్వగన్.)

చం. కలికిమిటారి కత్తెలు జగానెలరాలను దాపినట్టి మే
డలఁ బుప్పువింటి రాజు జగడంబులఁజేసి యలంతనొంది ప

For REFERENCE ONLY

చ్చలచెలువుల్ హొయల్ గులుకుఛాయలగుమ్మరువేళబూరినా
దలఁపున డిగ్గుచందురునెదన్ గల లేడిని మెత్తురెంతయున్.

గీ॥ ఇంద్రనీలసౌధ సాంద్రకాంతిచ్ఛట
ఘనఘనాఘనంబు ననుకరింప
నటచరించు కాంచనాంగులు మెఱపులై
మెఱయ హంస లచట మెలఁగనోడు.

ఉ॥ చొక్కపుమేడలన్ మణుల శోభలు గుంపులుగప్పికొన్నచో
చిక్కని మింటనుండు రవిచందము జూడగనొప్పె నప్పురిన్
చిక్కని (కేతువాయువులచేఁ దెగి ద్రోయఁధుని) రక్తపద్మవిా
దిక్కున (కేగుదెంచెనని దేవతలెల్లరు సంభ్రమింపగన్.)

గీ॥ శ్రీధర వృషాధి వసుదేవ శోభితంబు
విబుధగణ సర్వమంగళా వేష్టితంబు
రజత కమ్రప్రభాసార రమ్యమైన
పురము కైలాస మననొప్పెఁబోలుపుమిగిలి.

చం॥ సురచిర చంద్రకాంత మణిశోభిత దిక్తటసౌధవీధి కా
గురుశిఖరాగ్ర భాగపరి గుంభిత భాసురపద్మరాగ సుం
దరరుచిజాల దంభరవి దర్శన ఫుల్ల సురసవంతినీ
వర కనకాబ్జలుభ్యదలివారను తత్పుర మెన్న శక్యమే.

గీ॥ తనకువలయాప్తి విష్ణుపదప్రసక్తిఁ
(దలఁచిరాజైన ద్విజరాజు దాటఁబో॥

సరణిగాదని యమృతాంశు సరణి మేర
మీఱకటనిల్చెఁ బ్రోలిప్రాకారరేఖ.

చం॥ పురిపరిఖాజలంబులు ప్రభూతతటద్వయ పద్మరాగ సుం
దరరుచిజాల సంగతులఁ దద్దయు రక్తిమఁ జెంది యంత భా
సురభుజగేంద్ర మస్తపరిశోభిత మౌక్తిక సంచయప్రభా
వరణము బూని పాండురతఁ బాటిలె నెప్పటి యట్ల వింతగన్

కం॥ సుమనస్సంతానాగమ
కమనీయంబగుచు సౌధగంధర్వగురు
ప్రమద బల శాత్రవాంతక
మమరావతి యనఁగ నొప్పు నప్పురి మిగులన్.

మ॥ శ్రుతి సంపన్నుఁడుగాక నిత్యముచరించున్ వక్రవృత్తిన్ భుజం
గతతి శ్రేష్ఠుఁడనంతుఁడెంతయనివక్కాణింతురప్పట్టణ
స్థితవిప్రుల్ విధి నాభిజాతుఁడనిబుద్ధిన్ మెచ్చరెల్లప్పుడున్
శ్రుతిసంపత్తి లసత్ప్రవృత్తి బుధులై శుంభత్సమారంభులై

చం॥ శరము సురారి సూతుఁడల సారసజాతుఁడుతూణ మబ్ధి వి
ల్లరణిధరేంద్రమన్నిటను లావరియున్ఁబురత్రయంబుఁదా
సరుసగగెల్చిదానఁది(?)పురాంతకుఁడన్నసమాఖ్యనొందియున్
సరుసకు నోడెనంచు నొకనాటికి రాజులుమెచ్చ రా శివున్.

చం॥ అరయఁగ రాజరాజని ధనాధిపు డంచు సఖుండటంచునా
హరుఁడు సమాశ్రయింపఁగ దిగంబరుఁజేసెనటంచుఁగిన్నరే

శ్వరుని తృణీకరించి పురివైశ్యశిఖామణు లాత్మమిత్రులు
స్ఫురతర భాగ్య భాక్త్వమునఁ ద్రోటిల నొప్పునఁ రొప్పమీఱుచున్

ఆ॥వె॥ ముఖ్యసేన తమకు ముఖ్యమౌనని విధి
చరణభవులు విప్ర చరణసేన
సేయ వారి వినుతిసేయ నేర్పెయ్యది
భవునకైన నబ్జ భవునకైన.

మ॥ కరముల్ సాచి ఘనాఘనస్థ నవముక్తారత్నరత్నంబు లా
దర మొప్పన్ నిజమార్తికాగ్ర్యమణిసంతానప్రదానంబు తా
రు వడంజేసి గ్రహించురీతిని కరాగ్రోదంబు పైజల్లుచుం
బురిదంతావళముల్ దనర్చు విచరద్భూరిభ్రమంబూనుచున్.

కం॥ ప్లుత(రేచితవల్గిత ధా
రితముఖగతులన్) నితాంత కృతివిస్మయతన్
గతపక్ష పక్షివరులన
నతివేగముఁగల్గి పురిని హయములు మెలఁగున్

ఉ॥ కేతనవాత ధూత దినకృద్రథవేగములై రథాంగశం
ఖాతత శాజ్గ శోభిత గదాసి నిరంతర కాంచనాంబర
శ్రీతతిచే మురారి క్రియఁ జెన్నువహించినయట్టి స్యందన
వ్రాతము లప్పురిన్ మిగుల రమ్యములై కనుపట్టు నెప్పుడున్.

చం॥ ఒకతఁ నరథపౌరుషము నొందిన వాని జయించినంతనే
ప్రకట పరాక్రమంబుగల బంట నటంచతిగర్వియైన వా

నికత యదెంత గొప్పని తృణీకృతపాండవ మధ్యముల్ సమి
(త్సకల కళాప్రవీణభట సంతతు లొప్పసురప్పురంబునన్.)

సీ॥ కర్పూర కస్తూరి కా మలయజగంధ
(పన్నీర మాదంపు) వన్నెమీఱ
హెచ్చైన యచ్చంపు పచ్చలన్(దనరు తో
రణములు చిల్కల రంగులీన)
జాళువా బంగారు జగ్గులీనెడు (మంచి)
యనటులువాకిళ్ల నంద మొంద
ధళధళలొల్కు నిద్దాయాణిముత్యంపు
ముగ్గులు కలకల ముద్దుగూర్ప

గీ॥ మేలినీలాల పేడల చాలుకాంతి
చదలు మచ్చను భ్రాంతిని కుదురుపఱుప
నలరు నయ్యారెయని చూపరులునుతింప
జగతి లక్ష్మీనివాసాఖ్యనగర మొప్పు

సీ॥ బంగారు గుబ్బలు పగడంపు ద్వారబం
ధంబులు పచ్చల దండిగడప
లొప్పైన వజ్రాల గొప్ప డాకట్టులు
ఘనమైన పద్మరాగము లనెలులు
ముద్దులు గుల్కెడు నిద్దంపు కెంపుల
తలుపులు నీలంపుస్తంభములును

చొక్కంపు ముత్యాల చూరులు పుష్యరా
గములఘట్టెలు కలకలనుసొంపుఁ

గీ॥ బెంచు వైడూర్యమణులతీ వంచముద్దు
టరుగులును కుందనపుఁజొక్కమైన చెక్క
(డంపుఁబనుల విడంబించి డంబమీఱు
నప్పురము హెచ్చు వినుతింప నలవియగునె.)

సీ॥ కనుఁగ్రొప్పుచును గిరుక్కున మళ్లి చూచిన
వేదాంతియైనను వివశుఁడగును
ఘమ్మనుపయ్యంట గాలి సోకిన వాని
యైనను మాయురే యనుచునిలచుఁ
తొలగినపైట గుబ్బలజాళువా ధగ
ధగ దీప్తి మరున్నైన బెగడుపఱచు
వగగుల్కఁదియ్యని సొగసుమాటాడినఁ
గనక గర్భుండైన వెనుక కేగు

గీ॥ నిలచు మెఱపులాయని చూపరులు వచింప
సమణిగణహేమ (ఘల్లులాచరణ చరణ
మంజు మంజీర లాత్మ సంభవనిశాత
సాయకము(లట్టులలరు వేశ్యా గణంబు)

సీ॥ (ఆలికుచంబుల నటుసిమ్మె వెలంత)?
కొనగోటిపైమించు కొసరు జాణ

చూడుమూ నీదండ జోడుగావలెఁగొమ్మ
పలుకొమ్మ దొరకినఁ బట్టు దిట్ట
కెంపైన పెదవిరి (దింపు చేరంబెంత? పలు)
మోపు(కొనుటకు) నెలవుగలదె
కలువనే గోరెద విలువజెప్పుము రామ
యొక్కటియైన నా కోరుపిచట

గీ॥ ననుచు నీరీతి వగగుల్క వలకి నవ్వ
డోలుకగులుకుచు విటకాండ్రతోడ ముద్దు
లొలుకఁ బలుకులఁ బలుకుచు వలపు మీఱఁ
బువ్వులమ్ముదు రవ్వీటఁ బూవుబోండ్లు.

కం॥ ఆరాజధాని కధిపతి
ఘోరాసి మృగేంద్రదళిత కుటిలారాతి
క్ష్మారమణ మత్తకుంజర
వారుఁడు మదనాభిరామ వసుధేశుఁడనన్.

సీ॥ తన చంద్రహాసోగ్రదంభోళికిని పర
క్ష్మాభృదావళి విపక్షత వహింపఁ
తనకీర్తి పూర్ణచంద్రప్రభావళి కొప్ప
రాజజీవంజీవ రాశిమలర
తన నిరంతరదాన ధారామృతమునకు
నొగి బుధేంద్రులు తృప్తులగుచు మెచ్చ

తన షణ్ముఖి గరుత్మాన్మంత్రి దేవత
కేతులు దుందుభ రీతిబూనఁ

గీ॥ బఱగుఁదారుణ్య లావణ్య భాగ్య భోగ్య
భాసమానా సమాన రంభామనోహ
రాంగ మదనాభిరామ సానంగశాస్త్ర
ధీమహిత హేళి మదనాభిరామమౌళి.

ఉ. ఆమదనాభిరాముని మహాద్భుత విక్రమమున్ ప్రతాపమున్
తాము సహింపలేమనుచుఁ దద్దయుభీతిలి యౌర్వవహ్నియుం
ద్యోమణియుం బ్రసిద్ధగతి దోచగ బాడబ భావమిత్రతా
స్తేమలఁ జెందిరింక జగతిన్ గల వే యుపమింప వస్తువుల్.

గీ॥ దానసౌందర్యముల మహోదారుఁడైన
ఘనుఁడు మదనాభిరాముండు గాంచినంత
జారు సుకవుల కష్టంబు, శత్రుశస్త్రి
మంగనల నీవులును చిత్ర మగును పొగడ.

కం॥ మదనాబి రాముఁడమ్ముల
పొచి వాడి శరంబుఁ దీయఁబూనిన వింటం
గుదిరిచిన నిండ లాగినఁ
గదలదు మృగిఁగూఁడి మృగము కాముఁడటంచున్.

గీ॥ రసవిచిత్రంబు మదనాభి రామ నృప ఘ
న ప్రతాపాగ్ని భూభృదౌన్నత్యకటక

ములఁ జరించిన శత్రురాజులగృహంబు
లందు జనియించుఁ దృణసమూహంబు పెలుచ.

కం॥ ఆ రాజచంద్రునకు భా
ర్యారత్నము కల్పవల్లి యన సౌందర్య
శ్రీరత్నాకర వేలా
ధోరణి రాజిల్లెఁ గామధుక్ప్రసూతయై

గీ॥ వాంఛలలరింప నాకల్పవల్లియైన
కల్పవల్లిని గలసి సంకల్పితేష్ట
కామతంత్రము మదనాభిరామ నృపతి
నెఱపి కనియెను నొక్కకన్నియను వేడ్క.

గీ॥ పుణ్యదినమున యామినీపూర్ణ తిలక
యనెడు నామంబు నితరులా యమకునిడిరి
అంత బాలిక నిత్యంబు వింతకాంతిఁ
(గ్రాలుచున్)మించెఁ జంద్రుని కళయనంగ.

కం॥ మిన్నగ నిగ్గులుమించిన
కన్నియకున్ శైశవంబు కడచనియెను మే
ల్వెన్నెలలుగప్ప రాత్రిం
బన్నిన చీకటి నొలంగుపగిదిం దోపన్.

చ॥ కలువలమించెఁ గన్నుఁగవ కంఠము శంఖ జయంబుగాంచె; చ
న్నులు లికుచంబులం దఱిమెనుద్దుల మోముదలంచెఁ దమ్మిబా

క్కలిభ్రమ నిగ్గుగాదనియెఁ గెజ్జిగిపల్లవ పంక్తి జగ్గుఁదా
తలమసియెన్ రథచ్ఛదముదా నెను కెంపులఁబోటికిత్రిజ

ఆ॥వె॥ చెలియముద్దుముఖము కళ దిక్కరాయని
వేఁ జయింపఁబూన వేడుకొనఁగ
వచ్చి పదములందు వ్రాలెనో చుక్కల
నంగఁదనరె చరణ నఖచయంబు.

గీ॥ సమణికాంచన ఘల్లులా చరణహంస
కాజ్జమణిఘృణి (యగు . చెలి యంఘ్రియుగళి
కలకలనుబల్కు సంచలఁగలసి మెలఁగు
గక్త పద్మద్వయంబన రమ్యమయ్యె.

గీ॥ రమణియను రాజ్యమునవలరాజు జేరి
నంతటను హంసకములను హంసభృత్యు
లచట నిల్పిన కనక కాహాళములనఁగ
జగ్గుగులుకుచుఁ జెలిముద్దు జంఘలమరె.

గీ॥ ధళధళనిజాలువా నిగ్గువాలుకు చెలియ
తొడలు చెలువొందె మదనుని తోట నడుమఁ
కప్పురపు పాములను సుధ తెప్పదేల
కట్టఁబెరగిన బంగారు కదళులనఁగ.

గీ॥ రత్నకాంచన కాంచివిరాజితమగు
వెలఁదిచొక్కపుఁగటి పువ్వువింటిదొరకు

హారోమమయధాళ ధళ రత్నధామ శాల
లాలితంబగు స్థలదుర్గలక్ష్మిఁగూర్చె.

సీ॥ కొత్తగావచ్చి విషమాంబకుఁడను రాజు
చెలియయౌను పట్టణముఁ బ్రవేశించునపుడు
కానవచ్చిన నేమేమి యౌనోయనుచుఁ
దెరలెనోయన మధ్యంబదృశ్యమయ్యె.

కం॥ చెలి యౌవనవనమధ్య
స్థలమునఁబూవింటిరాజు జలకేళులకై
జలజభవుండొనరించిన
కొలనన సతి నాభి ముద్దు గులుకుచు నొప్పెన్.

కం॥ బలసిన గుబ్బలనలఁదిన
గళితపుఁ గస్తూరి చన్నుఁగవ యొరసిన మి
క్కిలి చాలుగఁ గ్రాలెనో యన
కలికి చొకాటంపు టారుకాంతంబయ్యెన్.

ఉ॥ పొక్కిలిబోదెయందు పరిపూర్ణముగాసుధయుండునంచుఁదా
చొక్కపురోమ రాజియను సూత్రము చేతను చేదినింపఁ బెం
పెక్కిన మేలిపిందియల సొచ్చెగనుం చెనొ యౌవనంబుసన్
మిక్కిలిదోచులక్ష్మియన మేలగు చన్గవయొప్పెఁగాంతకున్

కం॥ గళము త్రిరేఖాంకితమై
వెలసెను శంఖంబనంగ విమలాంగికి; క

ల్పలతికలన బాహువులు
జ్వలమణిభూషణ విలసన సంపదఁబూనెన్.

గీ॥ నలువ బంగారుతమ్మిమొగ్గలను చెలియ
చన్నుఁగవఁజేసి వికసన సంశయమున
పూర్ణచంద్రుని మీఁద పెంపుగను నిలిపె
ననఁగఁ దరళాక్షి రమ్యముఖాబ్జమలరె.

గీ॥ తరుణి మృదుమధురారుణాధరముతోడ
సమముసేయంగవచ్చు విద్రుమము సుధయు
బంధుజీవక మొక్కటభాసమాన
తామరసమున నున్కిని దాల్చెనేని.

కం॥ చెలికాఁడగు చంద్రుండా
చెలిచొక్కపువదన లక్ష్మిఁ జెందఁగఁ గలువల్
నిలచెనో తత్సాపద నస
నలిచికురకు నలరెఁగన్ను లందములగుచున్.

ఉ॥ ఈరమణీ మణీ మణికి నీడు జగత్త్రితయంబు లోపలన్
రారుసుమా మనోజ్ఞ గుణరాజిని రాముల నెంచనంచు నా
వారిజగర్భుఁడా మెతల వ్రాయుచు నాద్యవసాన సీను శ్రీ
కారములుంచెనో యనఁగఁగామినికర్ణయుగంబు భాసిలెన్.

ఉ॥ సారసపత్రనేత్రయను చారుపురంబును జేరి మన్మథ
స్మారమణుండు కస్తురిని జాదినకమ్మవితావులీను మే

త్రీరుకమానుజోడుపొది(దీసియటుంచెనో కోయనంగఁ)జె
న్నారెనుకాంత కన్బొమలు నందపునాసికయద్భుతంబుగన్

గీ॥ మహితకచభారనీరద మండలంబు
వలన గళరాజ శంఖంబు నందు వెడలి
చాలుగానిల్చి యున్న ముత్యాలనంగ
కాంతకొప్పారె రదన రేఖాద్వయంబు.

కం॥ నీలపుఁగునుకల దగ దగ
డాలునటుండుండుమను మిటారి కురులు; నై
వాలము సుంతయుఁడీకొనఁ
జాలదు పో యుత్తమాంగ జములగుకతనన్.

సీ॥ చక్కని నెమ్మోము చంద్రకాంతంబంచు
నెఱిగుల్కు కురులింద్ర నీలమణులు
సొంపగు కెమ్మోవి చొక్కమౌ బల్కెంపు
కరములు పద్మరాగములు నఖర
ములుగొప్ప సిద్ధంపు ముత్యముల్ చకచక
మను దంతములు వజ్రమణులు చరణ
యుగళంబు జోడైన పగడంబు ధళ ధళ
ధళమను మేను కుందనము చెలికి

గీ॥ (అహాహా! మజ్జారె! జవ్వనమనెడి) జాళు
వాపసిండిని చెలువు మవ్వంబుమీఱ

బమ్మచేసిన రత్నంపు బొమ్మయనఁగఁ
జూపరులు మెచ్చ నలరె నా సుందరాంగి.

కం॥ నిండారు జవ్వనము మెయి
నిండని మునుపే మృగాక్షి నిత్యము శిక్షా
పాండితి గీత విశేషా
ఖండపటిమఁ బూని చెలఁగెఁ గడుఁజిత్రముగన్.

మ॥ రమణీ మన్మథ! మన్మథాహిత (రసాప్రరంభ! రంభావిటో
పమసౌందర్యనిదాన!) దాన గుణ శోభా భాసమానాసమా
న మదేభాశ్రిత వాస! వాసవసమాన స్ఫారసద్భోగ భా
గ్యమహానాయక చంద్ర! చంద్రశర ముక్తాకీర్తి భూషోజ్జ్వలా.

కం॥ పరమద దంతావళకే
(సరి విక్రమ! తనుజితాంగజా యుగదవి)
స్ఫురదంగ రామణీయక
సరసమధుర వాగ్విలాస చంచత్స్థానా.

మా॥ నిరతమధుర మూర్తీ నిర్మలస్ఫారకీర్తీ
పరమదపరిహారీ! పాలితాశేషసూరీ!
నిరుపమ సుచరిత్రా! నిత్యసర్వత్ర జైత్రా
సురుచిర గుణజాలా సుందరీబృందహేలా.

గద్య. ఇది శ్రీమదరవింద నాభపదారవింద మిళిందాయ మాన
మానస భారద్వాజ పవిత్రగోత్ర చెన్నూరు
రామచంద్రకవీంద్ర పుత్రాంధ్ర గీర్వాణ
భాషాకవితా సుమనోద్రిశోభ నాద్రి ప్రణీ
తంబైన శృంగార సుధా సముద్ర
పూర్ణ చంద్రోదయంబను
మహా ప్రబంధంబునందు
ప్రథమాశ్వాసము.

మంగళము.

శ్రీ శుభమస్తు

శృంగారసుధాసముద్రపూర్ణచంద్రోదయము.

ద్వితీయాశ్వాసము.

కం॥ శ్రీవర పదాబ్జ భక్తి
శ్రీవిలసిత హృదయ (సమద రిపుశిక్షాద
క్షా!) వందిత గుణగణ స
ద్భావాశ్రిత గుమ్మడంపు పాపయ్యనృపా.

వ॥ అవధరింపుము

కం॥ ఆనంద నిధానంబై
యానందన చంద్రరేఖ యనువుగఁ
దైనందిననమున్ ముదమును
బూనుచు మదనాభిరామ భూపతి యొప్పెన్.

వ॥ అంత నొక్కనాడఖండవైభవ ఖండితాఖండల విభవప్రాండిత్యుండును, పాండిత్య నైశిత్యదండిత కుండలీశ్వరుండును, ఈశ్వరారవింద జాత బృందారక వందారు బృందవందిత సుందరార

విందనాభ పదారవింద వందనతుందిల మరందబిందు సందోహ నందదిందింది రాయమాన మానసుండును, అసమాన జైత్రయాత్రా కాలిక రథకరటి ఘటా ఘోటక భట నిరాఘాట ఘాటి ఘట్టనోద్ధూత ధరాపరాగపిహిత దినకర ప్రసర్ధమాన సంతమస హరణచణ వజ్రమౌక్తిక దేదీప్యమాన శారద రాకాచంద్రాయిత నిజశ్వేతాత పత్రప్రభా కౌముదీముదిత బాంధవ మిత్రజీవంజీవా కుంఠ కరటి కంఠ ఘంటా ఘణం ఘణం ఘణం ఘణ శింజానకింకిణీ గణ గణ క్వణన భృంహిత నిస్సాణ ధణం ధణం ధణ ఘన ఘనాఘన గర్జిత నిర్జిత సకల దేశాధికరణా ధిక్కరణ రాజహంసుండును, హంసనందనాధిక దానసకల విద్వత్కవిగాయకాది రక్షా దీక్షా దక్ష కరుణాకటాక్ష వీక్షణుండును, ధరణీసురాశీర్వాద వర్థిత పుత్రపౌత్ర పూజ్యప్రాజ్య సామ్రాజ్యుండును, కామినీమణి నయన చకోర చంద్రాయిత సుందర దేహ మదనాభిరాముండగు మదనాభి రామచంద్రుండు ప్రత్యూషంబున భేరీ మృదంగాది నినదంబుల వందిమాగధ జయ జయా రావంబుల వీణానినాదంబుల, మేలుకాంచి, శ్రీ మదన గోపాల చరణధ్యాన పరాయణుండై లేచి, మణిదర్పణాది దర్శనంబు జేసి, గుంపులు గుంపులుగా సొంపులు నింపు కొంపుల పావాలుదొడిగి, క్రీడామందిరంబు వెడలి, నెడ నెడ జడ యానలు గడగడ గుబ్బల బెడంగునన్ వడకుకొను లొయ్యారంబులొడ గూర్పకై దాడలొసగ జనుదెంచి మజ్జన గృహంబున కలకల నవ్వు మొగంపు చిలుకల కొలుకుల

గిల్కులందియల ఘల్లులు కంకణ ఝణం ఝణారవంబులు నేకీ భవింప, రతనాల కుందనపుం జెంబుల నఖంపచంబగు పన్నీరంది మజ్జనంబాచరించి, సాలంకార చతుష్టయుండై వెడలి భద్రదంతా వళము నెక్కి, ధవళాత పత్రంబు డంబువహింప, సొంపులుగుల్కు పగడపు స్తంభంబులును, హెచ్చైన మేల్పచ్చల పచ్చతోరణంబు లును, మరకతమణి కుట్టిమంబులును వజ్రకీలిత కవాటంబులును, సీలనీల సోపానంబులును, పద్మరాగ గవాక్షవేదికలును, ముక్తామణి వితాన వితానంబులును; వైడూర్య ధగ ధగాయమాన కనకసాలభంజిక లును, సభాంతరంబవలనుండునోయని భ్రమియింపం జేయు నిలువు టద్దంపు గోడలును, నిగన్నిగాయ మానంబులై సొంపులు గ్రుమ్మ రింపం బుణ్యజనాధారంబై విబుధసేవితంబగుచు మణిగర్భితంబై రత్నాకరంబు ననుకరింపుచు సుమనోమనోహరంబై, సుధర్మ యనంబరగి, యొప్పుకొలువు కూటంబుజేరి, మణిమయహిరణ్మ సింహాసనంబునం గూర్చుండి, ఫళ ఫళమను వైతిచి చారులు, పున్న మ వెన్నెలలుగాయు నిండు నీలశ్శృంగ సంగత కురంగధర పూర్ణ బింబంబుదయరక్తిమ రక్తంబైన తెలుంగున సొంపగు కెంపుల తురాయి జగాకెంజాయంగప్పి సొబగుమీఱు ధవళోష్ణీషంబు శిరంబున జగ్గుగులుక రాజమార్తాండుండు గావున బంగారుజరీ కెంబట్టు దుప్పటి లేత ముద్దుటెండగాయ భూపాలచంద్రుండుఁగావున ఘుమం ఘుమం ఘుమం ఘుమాయమాన కర్పూర చందనంబు చికిలి వెన్నెల నిగ్గులనీన, గస్తూరితిలకాలంకృతంబైన సమ్మోహను

కదలని గండుతుమ్మెద వడువున నమమ బెడంగుంబూనఁ గట్టాణి ముత్యంబుల యొంటలు ముఖచంద్రుని సేవింప చిత్తా స్వాతి తారలు నిరుదెరంగుల రంగులుగులుక నిలచెనోయన, పెంపు వహింప, గళంబున ధగద్ధగాయమాన మణిఖచిత కనకమయంబగు పతకంబు మెరయ; చొక్కమైన ముద్దుమొగపుమాత్మెలి జోలి కొరగి రాజకందర్పుండౌట లీలారవిందంబు నొక్క కెంగేలఁగీలించి సాఖశాయిసిక సౌవస్తిక, బుధనామసచివ సుకవిగాయక వైణిక వాంశిక మార్దంగికనికరంబు నిజ విద్యావివాదంబు లొన రింప వందిమాగధ రాజ సనాతనాధునాతన రాజనిదానదాక్షిణ్య శౌర్య గాంభీర్య బిరుదవ్యాఖ్యాన పద్యగద్య పద్యంబులు ప్రస్తు తింప కనక మాణిక్య చాకచక్య ఘల్లు లాచరణ మంజుమంజీర వై వార కంజాక్షులు నర్తనంబులుసలుప నొయ్యారంబుగా పయ్యెద యొరపైన గబ్బిగుబ్బలవిడిబడు కుందనపు మేల్ డాలు చూపరుల చూపుల నాప ముద్దులుగుమ్మరించు ముద్దుగుమ్మలు కపురపు బాగా లొసంగి వాలారు గోరుల కెంజాయ లేమావి కెంజిగురుటాకు మడుపులవలెనుండు తెలనాకు మడుపులొసంగఁ గంకణ ఝణాం ఝణ రవణంబుగా నిద్దరు ముద్దియలు చామరంబులుబూని వీవ నూఁగిగంపు బుడుతలు కెంపులరవల్గల పటికంపు పన్నీరు గిండి కపురపురపు సురటిచొకాటంపు తిరువారు రతనాల పిడిచూఁడపన్న రాగములుదాపిన నీలాలడాలుబూని చెంగటనిలువ వింధ్యమాఁకె డినచందంబున, జగన్మోహనుండైన మన్మధ మహారాజు గొలు

పుండుశేవ విలసిల్లుచుండి చంద్రశేఖరుండను మంత్రిశేఖరుం
గనుంగొని సవిలాసంబుగా నిట్లనియె.

గీ॥ యామినీ పూర్ణతిలకకు యౌవనంబు
పూర్ణమయ్యెను; మునుపె యా పుర్వబోడి
సకల సంగీత విద్యావిశారదయయి
పెరిగె సాహిత్యమింకఁ జెప్పింపవలయు.

కం॥ సంగీతమునకు భూషణ
మంగన చదువంగవలయు, నఖిల విబుధలో
(కాంగీకృత రసవత్కా-)
వ్యాంగము లివి నాకు ముఖ్యమగు వాంఛ మదిన్.

కం॥ దీనికి నెద్ది యుపాయము
బూనగ వలయునో? విశేషబుద్ధివి విద్వ
న్మానితుఁడవు నీపుగదా
నీ నేర్పునఁజెప్పు కార్య నిశ్చయసరణిన్.

కం॥ అనఁజంద్రశేఖరుఁడు రా
జున కనియెన్ దేవ యాదియు చోక్క-పుఁబని; యీ
ఘన విద్వద్రత్నంబులు
నిను నిత్యము(గొల్చియుండ నేర్పఁగ లేరే?)

కం॥ అనిన మదనాభిరాముఁడు
మనమున నుప్పొంగి కార్యమగ్నుండై స

జ్ఞనవరులకీ ప్రయోజన
మనువుపడగఁదెలియఁబలుకు మనవినియాంతన్.

వ॥ విని చంద్రశేఖరుండు విబుధమండలంబు నుద్దేశించి యిట్లను:- పండితాఖండలులారా, రాజచంద్రుండగు మదనాభిరాముండు తన యనుంగు కూతురగు యామినీ పూర్ణతిలకయను కన్యారత్నంబునకుఁ గావ్యనాటకాలంకార శృంగార కళావిలాస విశారదత్వంబు నాపాదింప నూహించె. ఇదియే యాశాస్యంబు గదా? మీయందొక్కరి కార్యావలంబనంబు సేయవలయు. మహారాజానుజ్ఞఁదదాశ్రితులగు వారి కాశ్రయణీయంబుగదాయని యుచిత రీతిని వక్కాణించిన వారలిట్లనిరి.

సీ॥ తర్కశాస్త్రోక్తరాద్ధాంత సిద్ధాంత సం
చారుఁడననియె మయూరశాస్త్రి
శబ్దశాస్త్రవిచార సర్వంకషుండనే
ననిపల్కె శాబ్దికేందాఖ్యశాస్త్రి
పూర్వమీమాంసా ప్రభూత పాండితినాకుఁ
గలదని నొడివె నిష్కంపశాస్త్రి
వేదాంత జలరాశి వేలాఝతాత్ముఁడ
ననిపల్కె నపర ఫాలాక్షశాస్త్రి

గీ॥ సాంఖ్యమత వేది ననియె విజ్ఞానశాస్త్రి
యోగ మెరుఁగుదు నని యెను నాగశాస్త్రి

రత్నగజహయశాస్త్ర పారంగ తుండ
నని యె నప్పుడు ప్రళయకాలాగ్నిశాస్త్రి.

కం॥ మిగిలిన శాస్త్రి సమూహము
తగబల్కెను నైజశాస్త్ర ధారేయుత యు
న్నగతి; యపుడనియె మంత్రికి
జగదీశ్వరశాస్త్రి వాక్య సారస్యమునన్.

వ॥ చంద్రశేఖర మంత్రిశేఖరా యీ లక్ష్మీనివాసరాజధాని యందు కావ్యనాటకాలంకార కళాశాస్త్రాది కళాధురంధరులగు బిల్హణ, మల్హణులను కవిరాజ శిరోమణులు గలరు. వారిరువుర యందు బిల్హణుండసాధారణ పాండితీశౌండుండు.

సీ॥ సకలర్తువులలో వసంత ఋతువురీతిఁ
బూవులలో మల్లెపూవు రేఁవ
విలుకాండ్రలోఁ దియ్య విలుకానిపగిదిశ
కుంతంబులను గరుత్మంతుకరణి
గ్రహములలోన భాస్కరుని చాడ్పున మహా,
నదులలోపలవియన్నదివిధాన
నగములలోపల నగరాజు పోలుపున
రసముల శృంగార రసము భాతి

గీ॥ దేవతావళిలో మహాదేవుసరణి
శాస్త్రములయందు వేదాంత శాస్త్రమట్ల

సకల భాషాకవీశ్వర సంఘమును
పరివిమలాత్ముండు బిల్హణకవి యొహెంచ్చె.

కం॥ ఆతఁడస్వహంబుఁ గావ్యా
మృతతత్పరత శిష్యసస్య మిగ్రస్తము స్వాతం
త్రత జీవించును క్షితిపుల
స్తుతి సేయఁగఁ బోడు గుణవిశుద్ధుండగుటన్.

కం॥ వినుబిల్హణకవిచంద్రుఁడు
ఘనమతి సత్కావ్యశిక్షఁ గావింపఁగలం
డని చెప్పిన రాజాజ్ఞం
గొని పిలిపించిన నతండు కుంతితతీతిన్.

కం॥ చనుదెంచి బిల్హణుండా
జనపతిఁ గని యుచితగీతి సరసఫలాఘ్రా
భినవ శుభాకుత లొప్పఁగఁ
గొని తదభిముఖిత్వమూని కుతుకముతోడన్.

గీ॥ విశ్వమదనాభిరామ సర్వేశ్వరస్స
దా దదాతు సుపుత్రపౌత్రపరికృష్ట
రాజ్య సంపద్భరాన్ తే నిరంతరం ర
మాశయోధరనవ కుంకుమస్ఫుటశ్రీ !

మ॥ అని యాశీర్వచనంబుచేసిన నృపాలాగ్రేసరుండా కసిం
ద్రుని కర్హాసన మీయఁబంచి యని యొందోత్తోస, సౌభాగ్యవే

మనమిమ్ము గనుగొంటి. మీరనగఁ బద్మాక్షావతారంబు; నా
జననంబింకిట సార్థ మయ్యెనుగదా సాహిత్యవాచస్పతీ.

శా॥ మీరీపట్టణమందె యుండియును నా మీఁదం గృపాదృష్టియే
పారన్ దర్శన మీయకుంచుట దయాప్రావణ్యగణ్యాంబె? యు
య్యారే (నామరదృష్ట మింతకు బలీయంబందు నేడేన్)దయా
పారావార భవత్పదాంబురుహ సేవంజేయ నేఁగోరెదన్.

గీ॥ అనుచు వినయంబుతో మద నాభిరాముఁ
డనిన బిల్హణుండనియె నో జనవరేణ్య!
వినుము విద్యావిశేష వివేచనమున
నింతకాలబు గడపితి నిప్పురమున.

కం॥ అరయుచు నిత్యము నరపతి
ధరరక్షించినను హెచ్చుఁదత్త్వజ్ఞా
చరణీయకృత్యములు భూ
సురు లితరాశ్రియముసేయ జొరరు నరేంద్రా.

ఉ॥ యో మదనాభిరామ నర పోత్తమ! శాత్రివశస్త్రమేఘుఘ్యం
ఝూమరు దుద్ధతిన్ దనరఁజాలి తలత్త్ల కాంతిచే జయ
శ్రీమహితత్వమొందిన గరిష్ఠ భవత్పటు ఖడ్గధారయే
భూమిసురాళిఁ బ్రోచునని భూసతి నిల్పెనుగాదె నిత్యమున్.

కం॥ అని బిల్హణుండు బలికిన
విని తా మదనాభిరామ విశ్వాధరేంద్రుం

డనియెన్ మత్కన్యామణి
ఘనకావ్యములందు శిక్షఁ గావింపవలెన్.
అని రాజుబల్క బిల్హణుఁ
డనియెన్ ముదమంది దేవ యట్టులె యగుంబో
విను నీ యనుమతి చొప్పున
నొనరించెదననిన నృపతి యుప్పొంగిమదిన్.

వ॥ తదనంతరంబున సబహుమానంబుగా జాంబూనద దాంబరా ణా వారణపల్యంకి కాగ్రహారాదికంబొసంగి నిజ నివాసంబునకు గొంపించి సభ్యుల వీడు కొలపి చంద్రశేఖరుండును దానును నొక్క యేకాంతస్థలంబున పూజవికెయందు సుఖంబుననుండి తిరిగిగాంచి యిట్లనియె.

చక్కనివాఁడు మాటలకు జాణ కళాగమ సాహితీ చణుం డక్కట బిల్హణుండితని యందముఁజూచిన మందయాన ల మ్మక్కయటంచు భర్తలనుమాని పయింబడవచ్చి నిచ్చలున్ జొక్కకయుందురే రతులఁ? జొప్పగునే మనకీతఁడుండినన్.

ధర కల్పవృక్షమనఁగా
బరగిన బిల్హణునిదేహ భాసురశోభా
నిరుపమ సుమమంజరి సుం
దరుల మనోభృంగములను తనపై నిల్పున్.

కావున కన్యకామణికిఁ గట్టెదుటం గవిసిల్చెనేని వి ద్యావివిధ ప్రకారముల నభ్యసనంబు పొసంగు నెట్లహం

గీ॥ చంద్రశేఖర యిక్కార్య సరణికిట్టి
సంధియముబుట్టెగాన నిశ్చయముఁజెప్పు
మనిన నతఁడిట్టులనియెనో జనవరేణ్య
ఈవెఱుంగని సరణి యెందేని గలదె.

గీ॥ అయిన నొకయుక్తిగలదు బిల్హణుఁడు కుష్ఠ
బాధితులఁ జూడనని మున్ను వ్రతముఁబూనె
కన్యకారత్నమంధులఁ గన నటంచు
ప్రతిన జేసెను మదనాభి రామచంద్ర.

కం॥ (ఇది మున్నె వింటిని నె
మ్మది నీవ్రతసరణిరా కుమారికిఁ గవికిన్
విదితంబుగ నిగదించిన
పిదపన్ మన కోరిక నెఱవేఱకయున్నె?.)

కం॥ శిక్షాకాలంబునను మృ
గాక్షికి నధ్యాపకునకు నడ్డముగా మ
ధ్యక్షితిఁ దెరగట్టించిన
రక్షితమయిఁకన్య చదువు (రాజలలామా.)

కం॥ అనిచంద్ర శేఖరుఁడు బ
ల్కిన విని యిదియుక్తమనుచు క్షితిపతి తననం

దన వేగబిలువఁ గంచుకి
జనము నియోగించె వచ్చెఁ జంద్రాననయుక్తా.;

చ॥ మెఱపుల గుంపు నిల్కడను మొందుగఁబూనుచుజగ్గు గుల్కఁగా
సరసిజ సంభవుండు యువసంఘము పైన శరీర భావమున్
మురువుగ గల్గువట్టులుగ మోహనవిద్యను జేసెనోకొ? య
బ్బురమని చూపరుల్ వెరగుబొందగఁగన్యక వచ్చె హెచ్చుగన్

సీ॥ క్రొక్కారు మెఱుఁగులు గుంపైయి నిల్చెనో
యను కుందనపుమేను నునుపుమీఱ
గబ్బి సిబ్బెపు గుబ్బ కవ యుబ్బుఁకు గడ
గడ కౌనువడఁకుచు బెడఁగుఁబూన
క్లల కల మను నెమ్మొగంపుఁజంద్రిసి కాంతి
జననేత్ర కుముదముల్ జగ్గుగులుక
ఘులు ఘల్లు మను హంసకంబుల మ్రోతకుఁ
బెంపుటంచలు కాళ్ళఁ బెనఁగుచుండ.

గీ॥ ముద్దు గుల్కుచు నుండెడి ముద్దుగుమ్మ
లిరుగడల నిల్చికై దండ లిచ్చుచుండ
గంధకస్తూరి మాలికల్ ఘుమ్మురనగ
ముదముతో వచ్చె యామినీ పూర్ణతిలక.

కం॥ అయ్యెడఁ జరణంబులపైఁ
దొయ్యలి శిరమాని మ్రొక్క,,దోడనె వేడ్కన్

26700

నెయ్యమున నెత్తి దీవన
లయ్యె యొసంగెంగూతునకు మహాభ్యుదయముగన్.

వ॥ దీవన లొసంగి ప్రియమున శిరము మూర్కొని నిపు
రుచు చిన్నిపట్టి నన్ను గన్నమ్మ, సత్కావ్య నాటకాది లలిత
సాహిత్య శిక్షాభిలాసమిప్పుడు నీకొనరింపఁ దలంచినాఁడ, నిప్పట్ట
ణంబున బిల్హణకవి యను విప్రుండు గలండతండు కావ్యనాటకాలం
కార శృంగార కళాశాస్త్రాది విశారదుండు, సంగీత విద్యాన
వద్యవగు నీకు హృద్యంబగు సాహిత్య సౌహిత్యంబు కుసుమం
బునకు పరిమళంబుపగిది భూషణంబగుఁగాదె, నైననొక్కటి గల
దతండంధుండు నీవు నయనహీనుల నవలోకింపవుగదా, యటు
గావున తెఱమఱుఁగున నిలచి యభ్యసింపుచునవుడు, కన్నియ
యట్టులె కానిమ్మని తదనుజ్ఞఁగొని నమస్కరించి యంతిపురంబు
నకుఁ జనియె నంత మదనాభిరామచంద్రుండు)

కం॥ (సంతోషంబున బిల్హణు
చెంతకుఁ దగుజనులఁబంపె; శీఘ్రంబుగ) ధీ
మంతుఁ డతండరుదేర సి
ద్ధాంతికమునను నిచి పూజ లందించితగన్.

మ॥ కవిచంద్రా మును విన్నవించితిఁగదా కన్యామణీశిక్షకై;
నవపద్మాననయైన యాబిడకు మేనం కుష్ఠరోగంబాగిన్
దవిలెన్ మున్నటినుండియక్కతన నిత్యంబున్ మిముంగొల్వ మే
లవునో కాదో వచింపగా వెఱతు నుద్యచ్ఛంకితాత్ముండనై

శృంగారసుధాసముద్ర పూర్ణచంద్రోదయము.

కం॥ అన బిల్హణుండు శుష్కులఁ
గననే నటుగాన నడుమఁ గల్పింపఁదగున్
వనజాక్షికి మాకును తెఱ;
యన రాజది లెస్సమనిమె హర్షాన్వితుఁడై.

వ॥ తదనంతరంబున నుచిత సత్కారంబున బిల్హణు వీడుకొలిపి యమ్మహీమండలా ఖండలుండు కార్తాంతిక నిర్వర్తిత శుభముహూర్తంబున స్వస్తి పుణ్యాహవాచన పూర్వకంబుగాఁ గన్యకామణికి మాంగళ్య స్నానాలంకారాదికం బొనరింపఁజేసి చిరత్న నూత్న కనక ఖచితంబైన శాలాంతరంబున మహార్హ తిరస్కరిణి గట్టించి యవ్వల కన్యకనునిచి, బిల్హణురావించి శుభముహూర్తంబున వాగ్దేవతార్చనంబాచరింపించి, యతనికి ననర్ఘ్యమణి కనక హారాదులఁ బూజయొనరించి, సకల శ్రుతిమనోహరంబై యాది కావ్యంబగు శ్రీమద్రామాయణశ్లోకరత్నంబు పఠింపఁ జేయించి, గో, భూమి, వస్త్ర కాంచనాది దానంబుల సకల విబుధయాచకుల సంతృప్తులం జేసె. అనంతరంబు యామినీ పూర్ణతిలకయు నిరంతరంబు విద్యాభ్యాసంబు సేయుచు నానందంబుగా విలసిల్లె నంత.

కం॥ సువకవి చంద్రుండగు బి
ల్హణుఁడా కన్యకకు సర్వలక్షణ లక్ష్యాం

బనఁజను శ్రీరామాయణ
మనువుపడగఁ జెప్పెనంతయు వేడ్కన్.

గీ॥ కావ్యనాటక శృంగార కావ్యమదన
శాస్త్రమర్మంబులన్నియు సంతతంబు
జెప్పుచును బ్రౌఢగాఁజేసె జెలియ నతఁడు
రాజసానందుఁడై తన్ను బూజసేయ.

శా॥ లోకాలోక ధరాధరా న్వితధరాలోలచ్ఛ కోరీ బుభు
త్సాశోకీవిరహార్తి హారకలసచ్చంద్రాతపద్యోమణీ
శ్రీకల్యాణయశః ప్రతాప శుభగక్షేమంకరప్రాభవా
స్తోకస్ఫీత భుజాబలాగ్ని భవ బంధు స్వర్ధరిత్రీమహా.

కం॥ పురహార విక్రమ శాత్రవ
పురహార శరశారదాభ్ర భోగీంద్ర యశో
త్కర కరవాలహృత భయం
కరశాత్రవరాజహంస ఘననృపతంసా.

సువర్ణశైల ధీరధీర శోభనోక్తి సంస్తుతా
కవీంద్ర భూరి భూరిదాన కల్పకకుమారు హా
నరప్రభూత భూతనాధ సానటద్యశోధరా
దవానలారివారివారిద ప్రకాండ కార్ముకా.

గద్య. ఇది శ్రీమదరవిందనాభ పదారవింద మిళిందాయమాన
మానస భారద్వాజ పవిత్రగోత్ర చెన్నూరు
రామచంద్రకవీంద్ర పుత్రాంధ్ర గీర్వాణ
భాషాకవితా సుమనోద్రిశోభనాద్రిప్రణీ
తంబైన శృంగార సుధా సముద్ర
పూర్ణ చంద్రోదయంబను
మహా ప్రబంధంబునందు
ద్వితీయాశ్వాసము.

మంగళము.

శ్రీ శుభమస్తు

శృంగారసుధాసముద్రపూర్ణచంద్రోదయము.

తృ తీ యా శ్వా స ము.

కం॥ శ్రీరాజిత షోడశ దా
నారూఢ కళాప్రవీణ యభినవ తేజ
స్స్ఫుర దిగంతయశస్సం
భారా శ్రీ గుమ్మడంపు పాపయ్య నృపా.

వ॥ అవధరింపుము

కం॥ అంతటఁ గాంతారత్నము
సంతతమును మదన శాస్త్రసారస్య సుధన్
స్వాంతమునఁ గ్రోలుచుండన
నంతదినములరుగుచుండె నంతకొకనిశిన్.

వ॥ మహనీయ తపనీయభిత్తిభాగ వజ్రమణిగణంబులును, నొప్పైన గొప్ప పవడంపు స్తంభంబులును అచ్చంపు గరుడపచ్చల కాంతి విలేపనంబులును, ముత్యాలమ్రుగ్గులును, ముద్దులు

సుల్కు గొప్ప నిలుచుటద్దంబులును, కెంపుల కోళ్లను, పచ్చ పట్టెలను నొప్పెడు హంసతూలికా తల్పంబులును, మణిప్రభాప్రదీపంబులును పరిచారికా కార్యంబు లొనరించు చిత్రింపు బొమ్మలును, కుందనపు పాన పాత్రికలును. శారికా కీరికా పంజరంబులును, బంధరతిరమమాణ రమణీ రమణాంకితంబులగు చిత్తరువులును, కనక తాంబూల పేటికలును, సువర్ణకలాచికలును వివిధ మధుర ఖాద్యోపాహారంబులును, కల్గి క్రీడామందిరంబు ననుకరించు విద్యా మంటపంబునం దెలమితాగునం బురుషాయితాది రతి రహస్య గ్రంధంబు గంధగజయాన చింతనసేయుచుండ, నివ్వాల బిల్లాణుండగ్గానసంబున నున్న సమయంబున నున్నతంబుగాం జందోద్రిదయంబైన, నేకాంతంబున కాంతామణి సన్నిహితుండు గావునం బంచశరశర పీడితుండై విషాదయంబు వర్ణింపం దొడంగె నదియెట్టిదనిన.

సీ॥ మారనారాచ నిర్మాణ శాణమనంగ
యామినీ కామినీ రామమత్త
వేదండ ధళ ధళ ద్విమల దంతాంచిత
ఖండసన్నిభ కర్ణ కుండలమనం
ప్రాగ్విధూటీకర భాసమానవిలాస
ఫుల్లాభి నవసితాంభోజ మనంగ
విరహ బాధాభినివేశ నిర్వృత్తప్ప
పతికు ముక్తాత పత్రమనంగ

గీ॥ కుముద భేదన మదనార్త సముదయాంగ
దళన తిమిర నివారణ తపనతాప
హారణ సరసిజ ముకుళన కరణమైన
సితకిరణ బింబ ముదయించెఁ జెలువుదోప.

చం॥ కలువల నవ్వఁజేయుచును కాములనంగ్రుళి యుంపఁజేయుచున్
జలనిధిఁబొంగఁజేయుచును చంద్రికలన్ వికసింపజేయుచున్
లలిత సరోజపాళులకు లక్ష్మిని బాపుచుఁ జక్రవాకసం
తతులభయమొంద జేయుచువిధుండుదయించెనుతూర్పుదిక్కునన్

ఉ॥ చీకటి గుంపులందొలఁగఁజేయుచు నిద్దపుఁబాడు వెన్నెలన్
కోకములార్తినొందగఁ జకోరములన్ రమియింపఁజేయుచున్
చాకచకీ ప్రభాకలిత చంద్రమణీ శిలలన్ సితాంబువుల్
జోకసృజింపుచున్ విధుడుచోద్యముగానుదయించెతూర్పునన్.

కం॥ రవి దోషాగమనము తా
నవిరళగతిఁ గాంచిచనియె, నక్కట శశివే
దివి నుదయమందె నట్టులె
భువిని కళంకికిని శంక బోడము నెమదిలోన్.

గీ॥ గగనమును వాపియందు చొక్కాటమైన
పుండరీకంబొ యిదియనఁ బొంకమైన
మారనారాచశాణ సమానలుదాల్చు
చంద్రబింబంబు తూర్పున జగ్గుజూనె.

గీ॥ గగనమంబుధి, నురుగు రిక్కలు, చొక్కాట
మైనఁదెలి దమ్మి శశి, తదభ్యంతరమునఁ
జూడనొప్పెడి నీలిమ చొక్కమైన
గండుతుమ్మెద యన వింత కాంతిఁబూనె.

గీ॥ ఆకసంబను శాణంబు నందు చొక్క
మైన గంధము రాశిగా నలవరించి
నడుమ గస్తూరియుంచిన బెడఁగుదోపఁ
చంద్రబింబంబు తూర్పున జగ్గుబూనె.

కం॥ ప్రణవము కందర్పాగమ
మున, కంబరఘోణికిని సముజ్వల దంష్ట్రా
భినవాంకురము, తమోవా
రణసింహము ప్రాచియందు రాజుదయించెన్.

కం॥ కరనఖరంబులఁ దిమిరో
త్కర కరి కుంభములు వ్రచ్చి తారాముక్తా
వరమణులు జల్లి తూర్పున
గిరుగుహాలోనుండి చంద్రకేసరి వెడలెన్.

చం॥ అరుణశరీరమూని యుదయంబయి మిత్రుఁడు గానరామిఁదాఁ
గరములుసాచి పద్మినిని కౌఁగిటఁజేర్చఁగఁబూనినన్ సుధా
కరుడని (మోముమోడ్చె, నల కాముకుఁడున్ తెల తెల్లబోయె) దా
మురిపెమునవ్వు నవ్వెను కుముద్వతి (యింతయుఁజూచియంతట న్

ఉ॥ కాదిది నింగి సంద్రమిది కావివి చుక్కలు ఫేనభంగముల్
కాదిది చంద్రమండలము గట్టిగ పాముల రేఁడు చుట్టయే
కాదిది చిహ్నమెల్లను; సుఖంబున నిద్దురపోవుచున్న యా
శ్రీదయితుండు; పామరులు చిత్తమునన్ గణుతింప లేరయో.

ఉ॥ కొందరు చెప్పిరంకమని కొందరు వారిధి పంకమంచు న
న్నొక్కండనుకొందరందరు గొప్పమృగంబని కొందరభ్రభూ
సుందరి ఛాయయంచు; శశి సుందర చిహ్నము కాదు కాదురా
తొందఱజైన చీకటి హరించి గుదిర్చెను కుక్షిలోపలన్.

గీ॥ కప్రులనేవు లనక పరికారములను
నెలను నెలకొన్న నీలిమంబటికి రేను
చక్కగాఁ జెప్పెదము శివస్యందనాంగ
కలన నంటిన మధ్యంపుఁ గజ్జలమని.

గీ॥ ఇది కురంగముగాదు కాదిత్తఁడు చంద్రుఁ
డరయ మన్మథుఁడను మాంత్రికాగ్రణి యువ
జనముపై జల్ల నల్లని సరస ఘుటిక
పెట్టియుంచిన సజ్జింపుఁ బెట్టియ యిది.

గీ॥ రాజబింబంబునందు సారంగముండు
ననుట సత్యంబుగాదు తథ్యంబు మేము
చెప్పెదము రోహిణీ కుచసీమనుండు
వచ్చి కస్తూరికశశి యెదపైని యొప్పె.

గీ॥ యామినీ పూర్ణతిలకా సవాధరంపు
వచనమై బ్రిహ్మ నీయుదరమునఁ బొదలు
నమృతసారంబు దీయఁగ నచటఁ దోఁచు
గర్తమది గాని కాదు మృగంబు చందురి.

కం॥ యామినీతి మారనారా
చారభటీధాటికులికి యమృతాంశునొగిన్
నారామృతధారావా
క్సారస్యము ముద్దుగుల్కఁగా వర్ణించెన్.

క॥ జాబిల్లి వచ్చుముచ్చట
లాబిల్హణుఁడిటు లమృత లహరి రాఁబలుకన్
ఆబిబ్బోక నతీమణి
తాంబులకలు మేన నద్భుతంబుగఁ గమురన్.

వ॥ గ్రింధావలోకనంబు చాలించి కించదంచత్కులకించితయై యిట్లని వితర్కించె.

ఉ॥ అంధుడు బిల్హణుండు తన యామె తెరచాటుననుండి నీవు స
ద్గ్రంధము లన్నియున్ చదువఁగా వలె నీతడు బుద్ధిభూత వా
తాంధయు సార్వభౌమునకు తండ్రి విధించిన నమ్మియుంటి; జా
త్యంధుఁడ యేని యీ తనుసుధాంశుని గాంచను శక్తుఁడెట్టులౌన్.

ఉ॥ నెయ్యము తోడఁ జెప్పెనని నే మదినమ్మితి గాని యిట్లు మా
యయ్యయు సత్యవాదియని హా యెఱుగంగద, తాతకేమి నే

నెయ్యెడఁ దప్పుజేసితినో? యీగతి వంచన మాచరించె పెన్
దయ్యమురీతి నేమనఁగ దైవము నాదురదృష్ట మయ్యయో.

క॥ కాలత్రియమందును గురు
లాలిత పదపద్మములకు లలి మ్రొక్కి తదీ
యాలఘువిధి విద్యాపరి
శీలన గావింపుమనుచు శిక్ష విధించున్.

గీ॥ చదువువేళను గురుపద జలజములకు
మ్రొక్కి చెంగటఁ గూర్చుండి ముదముతోడఁ
దన్ముఖంబున తనదృష్టి దార్చివార
లుచ్చరించెడి రీతిఁదా నిచ్చ జేర్చి.

ఉ॥ చెప్పిన యర్థమెల్లఁ దన చిత్తములోనిడి యుక్తి దోచె నా
యొప్పుగురీతిచే నడగి, యుత్తరమిచ్చినవారి యానతిన్
(దప్పక తప్పుదిద్దుకొని తా బహుధా ధనధాన్య సంపదల్)
మెప్పుగనిచ్చుచున్ జదువ మేలగునంచు విధించుశాస్త్రముల్.

గీ॥ ఇట్టి విధిపూర్వకంబుగా నేను జదువ
నైతి మాయయ్య మాట తథ్యంబటంచు
నిపుడు చూచెద బిల్లణుఁడెట్టివాఁడో
యని మనంబునఁ దలపోసి యంబుజాక్షి.

వ॥ వసితభంగమైనఁ గానిమ్మని దిగ్గన లేచి తత్తరపడుచుఁ
బొత్తంబుగట్టిపెట్టి దిట్ట యగుఁ గాన తెరయొక్కించుక

యోరజేసి ముద్దుమొగము గానఁ పింపుచుండ.

మ॥ కనియెన్ కన్నియ చంద్రసుందరముఖున్ కంజాతపత్రాక్షునిన్
కనకాంచన్మృదు దేహరంగంబుగలు ముక్తాచాకచక్యప్రభా
ఘనుఁ, కంఠీరవమధ్యుసం బృథులవక్షుస్కున్ మణీహారకం
కణ కర్ణాభరణాంగుళీయక కనద్గ్రైవేయునిన్ బిల్హణున్.

కం॥ అత్తఱి చిత్తరిమీఁదన్
చిత్తభవుండార్చి పూవు సింగిణిచేతన్
మొత్తముగ గుప్పివిడఁచెఁ త
త్తఱి మను తమ్మితూపులను, తత్కవియున్.

వ॥ పొదుపు గుబ్బలి శిఖరంబు పిమ్మటనుండి కొంతగన్పట్టు శారదరాకా చంద్రబింబంబు తేవఁ దెంమరుంగున నొక్కించుక గనఁనగు మగువ నగు మొగముఁగని యిట్లని వర్ణింపఁ దొడంగె నది యెట్టిదనిన.

చం॥ పరువపుఁజంద్రుడో సొగసుపద్మమొ యద్దమొ నెమ్మొగంబొహా
స్మరవిశిఖంబులో (సరసి జంబులొ చేఁపలొ కన్నులౌర! బం
గరు కలశంబులో లికుచ కమ్రఫలంబులొ చన్నులో భళీ
మెఱపొకొ లేక కుందనపు మేలిమితీగయొ మేనివింతయో?.

ఉ॥ కాదిది మోముసత్యము మృగంబెడబాసిన చంద్రబింబమే
కాదిది చన్నుదోయి సుఘఁ గల్గిన కాంచన కుంభయుగ్మమే

కాదల కాకదంబమిది కన్గొన మన్మథశస్త్రశాలయో
కాదిది కన్నుదోయి యువకాండ మతంగజ శృంఖ

ఉ॥ సంతమసంబు చందురుఁడు చాపము కల్వలు పల్లవ
వింతశుకంబు నాకసము వీణియబంతులు భూమి
త్యంత మనోహరంబులగు నంబురుహంబులు కాప
కంతుఁడు (సంతరించి యొసకంబుగఁ గాంతసృజించె

చం॥ చెలి చనుదోయిమధ్యమునఁ (జిక్కిన చిత్తము రాప
జ్వాల కషణంబునన్ నిలువఁజాలక పోయెనో పేని
జలనిధిలోమునింగెనో కో? జవ్వని యౌవన కాన
గల మదనుండు దొంగిలెనో గాక యెఱుంగగ వ

చం॥ చెలియ మొగంబు గన్గొనినఁ జెప్పగ నేటికి జంద్రబి
కలికిమిటారి కన్నుఁగవఁ గాంచినఁ గల్వల నెంచ వ
లలన విలాసపుం బలుకులన్ విన వీణియ నాలకింతె
చెలి చనుదోయి జూచినను చిత్తము నీరజకోశ

వ॥ అని యిత్తెఱంగున చిత్రజాయత్త హృత్తా
బిల్హణుండుగ్గడించిన నచ్చంచలాక్షి యక్షీణరాగయై
నారవిందంబు తెరిచూచి తొడిబడి తోడనె పయింబ
లుండునో యతని మనంబును మనంబెఱుంగదుగదా
ర్కించి యవ్వల నొక్కరమణీయ భిత్యంతరాంబునఁబడి
పుంఖంబులై (చక్కెరఖాణాపుఁ గంఖాణు) బాణంబు
దోఘాయమానాంగియై యిట్లు పక్కాణింప దొడంగె.

ఉ॥ నిండినవేడ్కన్ నన్ గలసి నిద్దపు గెంపని మోవి జాళువా
గిండులటంచుఁ జన్నుగవ కృష్ణ మణిద్వయమంచు కన్నులున్
మొండగు మౌక్తికంబులని (మేల్ రదనంబులఁ జూచిమెచ్చునే)
దండఁ జరింప నైతిఁగద దైవము! విద్యయితండు చెప్పగన్.

కం॥ (ఆచార్య పాదపూజల
నేఁ జేయను చేయవలయు నిపుడాతని వా
జ్మోచాఘలరుచినలరెద
నాచిత్తముపల్లవింప నయవినయగతిన్.

కం॥ గురుదక్షిణ యొసఁగెద నా
గురుపునకున్ కనకకలశకుచపరి రంభం
బురువడి యొనరునచిత్తం
బెఱుఁగఁగదా నాదు భాగ్య మెట్లున్నదియో.

గీ॥ లక్షణంబు దెలిసి లక్ష్యంబు దెలియని
చదువదెంత నేను జదివినట్టి
రతిశాస్త్రమునకు నితనితోఁ బురుషాయి
తాముల రమింప నగునుగాదె.

ఉ॥ ఇంతియుకామ సౌ యిపుడు హెచ్చుగ పచ్చనివింటిజోదు క
ర్ణాంతవికృష్ట పుష్పధనురాహిత కౌసుమ బాణజాల మ
త్యంతకృతాంత ధోరణుల సక్కుట నాపయిఁ గుప్పజొచ్చె నీ
వంతమురంతమయ్యె బలవంతము దైవము చింతకంతకున్.

ఉ॥ చల్లనిగాలి తేరు జలజంబులు గోలలు పువ్వుచోక్కమో
విల్లు, మధు వ్రతౌఘములు వింటికి నారి శుకద్విజావళుల్
బల్లిదులైన పోటరులు భావుక వృత్తులనుండ నీకు నేఁ
జెల్ల; ననాథ బాలికలచిక్కులఁ బెట్టుట మేలె మన్మథా

మ॥ అలపద్మాలయ నీకుఁ దల్లియట పద్మాక్షుండు నీ కేమగున్
భళి(రా పద్మభవుండు సోదరుఁడగున్) పద్మంబులస్త్రంబులై
విలసిల్లుం గద; పద్మబాణుఁడవనన్ విఖ్యాతి జే నొప్పి భూ
స్థలిపద్మాస్యల నేచుటొప్పగునె? లోఁ జర్చింపుమా మన్మథా

ఉ॥ నీజనకుండు దీనులను నిత్యముఁ బ్రోచు నభీష్టదాయియై
నీజనయిత్రి కన్గడల నెట్టనఁ జూచిన నాశ్రితాళికిన్
రాజిలు సంపదోఘ మదిరా మదిరాక్షుల నేచు బుద్ధి నీ
కీ జగతిన్ ఘటిల్లుటకు నెయ్యది కారణమయ్యె మన్మథా.

ఉ॥ హా మదనా భవచ్చరిత మక్కట చిత్రములోఁ (దలంచినన్)
సోమునకీవు నిత్యము త్రిశుద్ధిగ శత్రుఁడవంచు నమ్మినన్
సోమునితోడుతన్ విరహశోషితయోషిదు దీర్ఘ వేదనా
క్షేమము నెట్టులొందెదవొ? శ్లేష పదంబున నో మనోభవా.

మ॥ యలగోల్పిల్కల గుంపునంపిపిదపన్ హేరాళమైనట్టి కో
కిలపౌజుంబురికొల్పిపిమ్మట మతాఘేయుంచుఁబూసింగిణిన్
బెలుచన్ దుమ్మెదనారిటంకృతులుబల్బీరంబుతోఁ జేయుచున్
వలరాజిప్పుడు నాపయింగవియఁ దా వచ్చెంజుమీ హా విధీ.

చం॥ ఒకతఱి నీలకంఠునకు నోడియనంగతఁ జూనె మన్మథుం
డు కుతలమందటంచు సుజనుల్ వచియింతురుగానినిత్యమున్
ప్రకటవియోగలోకములు బాధలుబొందగఁ బట్టి చంపుద
ర్పక ఘన నీలకంఠపరివారిత నొప్పదె చిత్రిమక్కటా.

ఉ॥ మేడ గవాక్ష మార్గముల మెండుగ నిండిన పండువెన్నెలల్
వేడిమి కుప్పతెప్పలుగ విప్పగు నిప్పుల కుప్పలట్లమే
న్నోడిమి తూలజేయుతఱి బొంగుచు గబ్బిమరుండు నాపయిన్
వాడి మెఱుంగు కెంజిగురు వాలొరదూయుచువచ్చె నార్చుచున్.

చం॥ సదయుఁడుగాక కాకలను చాలకృశించుచునున్న నాపయిన్
గొదగొని యూర్చిపేర్చి బలుకోపమునన్ వలరాజువచ్చి శా
ననదెపదనైన కెంజిగురుటాకు కఠారి బిరానదూసి నా
యునురు మిటారియబ్బురపుటుబ్బులగుబ్బలఁగ్రుచ్చెనక్కటా.

ఉ॥ తీరని మారుబాణములఁ దేకువదూలిన నా యురస్థలన్
కీరమువేగ నోమధుర గీరము చోరుసితోడ జెప్పుమా
యూరక సజ్జనుల్ పరు నొందిన యాపద దోతురక్కటా
కూరిమినిన్నుఁ బెంచితి సకుంఠిత నిర్దయతన్ వసించెదే.

మ॥ చెలియల్ దగ్గరలేరు, మారుఁడను కార్చిచ్చిత్తరిన్ నాపయిన్
బలువీఁకన్ గదిసెన్ శరీరము పయింబాటిల్లు పూదండలు
జ్వలకీలిత్వము బూని కాల్పదొడఁగెన్ శక్యంబుగాదింకిటన్
నిలువం దాళఁగఁజాలఁ జాలమ చిలో నిర్మోహివైతే విధీ.

ఉ॥ కోరిబిరాన కప్పురపుఁ గుమ్మెద త్రొక్కి దలేక తెంపునన్
చేరగరాని వెన్నెలను చిప్పనఁ జొచ్చెద గాక మల్లెపూ
ల్గూరిచికట్టి దండల సుకుత్తుకఁ గట్టెద నిట్లుగాని చో
వారక మావికొంజిగురు బాకెద రొమ్మున గ్రుమ్మఁజూచెదన్

గీ॥ అన్నుచుఁ జింతింప బిల్హణుండని యోఁ దరుణి
నీ జెనుకుమాపు బాణముల్ నిండి నాదు
మేనఁదాపంబు రెట్టించె గాన వేగ
వచ్చి యధరామృతంబిమ్ము వాంఛదీర.

కం॥ నెలతమ్మి పూవులకు తా
తలమసి చిరుతగవుగులుకు తాటంకయుగో
జ్జ్వలదీప్త కపోలంబగు
కలికీ నీమొగముఁజూపు గారవమొప్పన్.

కం॥ కలకల నవ్వెడు శారద
జలజ జలజవైరిబింబ చకచకదీప్తుల్
తొలఁగింప సొంపునింపెడి
కలికీ నీ మోముఁజూపు గారవమొప్పన్.

కం॥ గిర గిర చక్రము లనఁగా
దిరుగుచు మధ్యమున గండు తేటులు గలమే
ల్సరసిజములనన్ చెలువగు
తరుణీ కన్దోయిముద్దు దయసేయఁగదే.

కం॥ ఒరపైన కల్వలనఁగా
సిరి గులుకుచు ఖంజనముల చెల్వమునించున్
తరచైన జగ్గుగలిగిన
తరుణీ కన్దోయిముద్దు దయసేయఁగదే.

కం॥ అద్దములనగా తల తల
నిద్దపు నిగ్గులను జగ్గునించుచు చాలా
ముద్దులు గులికెడి చెక్కులు
ముద్దియ ముద్దాడనిమ్ము మొనసిరతులలోన్.

కం॥ సరసమయి జంబుఫల సుం
దర భావము మించి మదన తాపజ్వర సి
ద్ధరసంబనఁ దనరెడి సుం
దరి నీ యధరామృతంబు దయసేయఁగదే.

కం॥ సరసంబై విద్రుమముల
దరముచు మార్దవ విలాస ధాళధళీ పూ
ర్ణరుచిర శోణద్యుతిగల
తరుణీ యధరాధరంబు దయసేయఁగదే.

కం॥ ధరలోన సుధా మధు శ
ర్కరలన్ మాధుర్యసిద్ధకథ వితథముగా
బిరుదువహించిన నీదగు
తరుణీ యధరాధరంబు దయసేయఁగదే.

కం॥ పరువడి తనరక్తిమ ముం
గర ముత్యము పద్మరాగ ఖండద్యుతిచే
సిరిగుల్కఁ దళ్కుఁ గల్గిన
తరుణీ యధరాధరంబు దయసేయఁగదే.

కం॥ తరుచుగ తమిచే మిక్కిలి
గిరచిన నను "ముంచ ముంచ కరుణాకర తే
చరణాభ్యాన్నమ" యనుచున్
తరుణీ యధరాధరంబు దయసేయఁగదే.

కం॥ "సరసయుతం కురు బింబా
ధరపానం కుచయుగేతు త్వన్నఖరాగ్రైః
ఛురిత" మ్మని బెగడు పడుచుఁ
దరుణీ యధరాధరంబు దయసేయఁగదే.

కం॥ పరిరంభణాదులకు దే
వర లక్ష్యముఁ జెప్పుమనుచు వాంఛింపుచు నా
దరమునఁ గౌగిటఁజేర్పుచుఁ
దరుణీ యధరామృతంబు దయసేయఁగదే.

కం॥ కరసంగ్రహాణేచ్ఛ పర
స్పరదేశము లాక్రమించి సంధి రహితతన్
దొరలవలె నాము కవిసిన
తరుణీ నీ చన్నులంట దయసేయఁగదే.

కం॥ అనవిని వనజాయత లో
చన సార్థకమయ్యె నాకు చక్కందనము బి
ల్హాణుఁడంగీకరణోక్తుల
నను పార్థనగాఁ జేసెననుచు నవ్వ మొగమునన్.

వ॥ మహార్హ్వా శయ్యాతలంబుననుండి లేచి సవిలాసంబుగాఁ జనుదెంచి బిల్హాణు పర్యంక సమీపంబునఁ బగడపు స్థంభంబు చాటున లజ్జావనత వదనారవిందయై నిలచిన నతండిట్లనియె.

కం॥ స్థంభమున చాటునిలువకు
మంభోజదళాయతాక్షి యంగజుఁడిదిగో
స్థంభంబున సాత్వికము
జృంభితముగఁ జేసె నహహా చిత్రముగాదే.

కం॥ పగవారల చే పట్టగఁ
తగవా మగువా భళీయధర బింబముతో
వగఁబూనిన వగతో నా
బిగి కౌగిటలోన డాగు భీతిల్లకుమా.

ఉ॥ తాళఁగఁజాల మన్మథుని ధాటికి బోటియిదేటి వింత రా
వే లలనాలలామ వినవే గురుధర్మము దేహమర్థమున్
తీలక నిచ్చుటే సకలదేవహితంబని విందు వేగదా
చాలిక చాలుసిగ్గుపడి జాణవు జాగొనరింపమేలటే

చం॥ అని తనకేలుసాచి జలజానన హస్తముబట్టి పాన్పుపై
నునుప నొకింతసిగ్గుపడి యొప్పులకుప్ప మొగంబు వంచినన్

మనముసనుబ్బియుటవియె మాంచని, ఘేటుని మూర్ఛిపేర్చితా
మనసిజుఁడిప్పు డిద్ధర సమంబుగ సేయఁగఁ జూచెనేటికిన్.

వ॥ రమణీమణిశిరోమణీ పంచశర శరపరంపరల పరితప్తుండ నైతి. యధరామృతంబు గ్రోలంగనిమ్ము. వచస్సుధల శ్రవణేంద్రియ పరితాపంబు నివర్తింపంజేయుము. జృంభిత శాత కుంభ కుచ కుంభపుంభావ శరీర భదాభ పియూషంబున దేహదాహంబు మాన్పుము. మన్మధ మహారాజరాజధాని నభిషిక్తుం జేయు మింకం జిక్కులం బెట్టిన తాళంజాలఁజుమీ యని గద్గద కంఠుడై చోరకవీంద్రుండు శై్ౖయంబునఁబల్కె, యంత

కం॥ చక్కెరబొమ్మ చోటాటపుఁ
జెక్కుల నఖరేఖలుంచి చిరునవ్వొలయన్
నిక్కముగా ఘరితంబిది
చొక్కముగాఁ దెలియుమనుచు సుందరికనియెన్.

కం॥ గబ్బిమెరుంగు చనుంగవ
నుబ్బుచు నంగుష్ఠనఖము లుంచుచుఁ బలికెన్
గుబ్బెత లక్ష్యంబిది కను
ముబ్బరమగు నర్ధచంద్రి మురుతర యుక్తిన్.

కం॥ చనుగవ క్రిందట తదయుఁ
దన వేల్గొరుంచి మీద తరుచుగ నాల్గిం
టను గ్రుచ్చి మయూర పదం
బున కిదిలక్ష్యంబు తెలియు ముగుదా యనియెన్.

కం॥ వాలారు గోరులన్నియు
బాలామణి చన్నుదోయిపై నిడి యనియెన్.
హేల శశప్లుత లక్ష్యము
లీలావతి యిది యటంచు లేనగవొప్పన్.

కం॥ ఉత్పల దళలోచన యిది
ఉత్పల దళమనుచు నొదివి యూరుస్థలులం
దుత్పలక దేహుండై ర
క్తోత్పలరుచు లీను గోరు లొయ్యన గుచ్చెన్.

కం॥ వనిత యధరాధరము ప
ల్మొననొక్కి లతాంగి కనియె ముద్దులగుమ్మా
మనంబునను ఘూణాక మిది
యని తెలియుము లక్ష్యసరణి యనువుగ ననుచున్.

కం॥ కలికి చోకాటపు డా చె
క్కిలి నొక్కి యతండు బలికె కీరవచన వే
తెలియుము లక్ష్యము దీనిం
బలుమరు మదిలోఁ బ్రివాళ మణికి సరసతన్.

కం॥ కెమ్మోవి నడుమఁ దిలకము
నెమ్మినతండొసరఁజేసి నెలంతా లక్ష్యం
బిమ్మెయిఁ దెలియఁగఁదగు తిల
కమ్మన కిది శాస్త్రమనుచుఁ గడువచియించెన్.

కం॥ చరణంబులఁ జరణంబులు
కరముల కరములును నెమ్మొగంబున మొగమున్
సరి బిగ్గ కౌగిలింపుచు
తరుణికి తిలతండులంబు తగఁదెల్పెరతిన్.

కం॥ అలరుల పాన్పున నెనరుగ
చెలియను తమికొద్ది నేర్పుచేఁ గౌగిటిలో
పలఁబెనచి క్షీర నీరము
నెలఁతా యిది తెలియుమనియె నెమ్మనమందున్.

కం॥ అలరుల విలుదొర తరితీ
పులఁ జెలిఁ దొడ కడను నిలిపి పొలఁతుక కనియెన్
లలియూరులఁ బిడించుట
నలఁతిగ నూరూప గూహమగు వినుమనుచున్.

కం॥ తన కనుఁగవఁ జెలికనుఁగవ
తన నుదురుం జెలియనుదురు తన వదనము భా
మిని వదనము పై పైనిడి
యనియెన్ బాలా పికాఖ్యమని సుందరికిన్.

ఉ॥ ఆరమణీ శిరోమణికి నారసికాగ్రిణి మన్మథాగమో
దారవిలాస రమ్యమయి తద్దయునొప్పెడి బాహ్యకేళి, యా
తీరున లక్ష్యబోధనము తేటగఁ జేసెదనంచు నల్పి కాఁ
చీ రమణీయదేశమునఁ జేర్చి కరాంబురుహంబు నేర్పునన్.

గీ॥ చోరుఁ డెప్పుడు తనదు హస్తారవింద
మాత్మ కరమునఁ బట్టెనో యపుడె భయము
స్తంభరోమాంచ దైన్యముల్ తరుచుదోఁచె
యుక్తమా భీరువులకిది యువ్వియందు

ఉ॥ చోరుఁడుబట్టి చేతులనుజూడుముచూడుమటంచుగ్రమ్ముచున్
గోరులు చన్నులన్ బసిడి కుండలుగొన్నను మేనెఱుంగదా
భీరువు యుక్తమే యతఁడు పేరిమిఁ గాంచి సడల్చి తిన్నగా
తోరపుఁ జేల మూడ్చుతరి దోఁచు ప్రమోదముఁ జెప్పశక్యమే
ఆ రమణీ మణీ మణికి హాయది యుక్తముగాదె యెంచినన్.

గీ॥ కలికి పర్యాయమునఁ బరాక్రమము జేసి
యలసి తలతలమని ముద్దుగులికి కన్ను
దోయి యఱ మూయుచును వలదోయి విడువు
విడువు మొక్కెద నని ప్రియు నొడివె రతిని.

సీ॥ కెమ్మోవి యానినఁ గెమ్మోవి యానుచుఁ
కౌఁగలించిన తాను కౌఁగలించు
గోరులుంచినఁ దాను గోరుల నుంచుచు
గిలిగింతలిడ గిలిగింత లిడుచు
చుంబనంబొనరింపఁ జుంబనంబొనరించు
దైన్యమొందిన తాను దైన్యమొందు
బంధనంబొనరింప బంధనంబొనరించు
మణితమిచ్చిన తాను మణితమిచ్చు

గీ॥ నిచ్చ మెచ్చిన మచ్చిక నిచ్చ మెచ్చు
సడలి కౌగిలి కౌగిలిసడలుగాను
రమణి తొలికూటమున నతిప్రౌఢ కరణి
మెప్పుగొనియెను రతిని నామేటిపలన

కం॥ పురుషాయిత రతి సలిపెడు
తతిఁ బాదద్వయమునందు తగ నెగిరెడు సుం
దరి జడ శిఖ యొనర్చెన్
మరుచే చుబుకమనగనది మధురంబయ్యెన్.

కం॥ పతి కంఠ హంసరవముల
సతి గళజ కపోత నినద సంతతిచేతన్
ద్వితయాను సరణమున మద
వతి కుచచక్రములు కొంత వడకం జొచ్చెన్.

సీ॥ కస్తూరి పంకంబు ఘనమైన జోడుగా
పృథుల నితంబంబు కదముగాఁగ
బలసిన కోడెగుబ్బలు హయంబులుగాఁగ
కాంతమా భ్రూలత కార్ముకముఁగ
చూపు దృష్టులె శరాసారంబుగా నను
రక్తియే మద కుంజరంబుగాఁగ
కాంచికా కంకణక్వణనంబె భేరికా
శంఖకాహళ మహా శబ్దములుగ

గీ॥ నఖర దంతక్షతములు మేన క్షతములుగ
రాజకన్యక క్షత్రి ధర్మ మహితయగుఁ
గాన సంగ్రామ సమయంబుగాగ నుపరి
సురతముం జేసి యెంతయు సొంపుమీఱె.

కం॥ గిరులు గడ గడ వడంకెఁ
ధర బిట్టదరెఁ శశాంకుఁ దారలు గప్పెఁ
ఘోరియంబర మిట్టట్టులై
యొరగెను చెలి లేచి సురతమొనరించుతఱిన్.

సీ॥ నెమ్మోము తమ్మిపై నిద్దంపు కుంకుమ
మఱి చెమ్మటను కొంత కరగిజాఱె
చెక్కుటద్దంబులఁ జొక్కమౌ మకరికా
పత్రముల్ నఖముల భంగపడియె
తొరంపుమోవి లత్తుక కన్నుదమ్ముల
నొక్కింత దవిలి కెంపెక్కవయ్యె
మేలైన గొప్ప ముత్యాలహారంబులు
చిక్కని చన్నులఁ జిక్కుబడియె.

గీ॥ కొప్పు సడలగఁ జీకటి గప్పుకొనియె
నలత నిట్టూర్పుగాడ్పుల నందమైన
మోవితలిరాకు గందె నమ్ముగుద సొక్కి
ప్రియుని యెదమీఁద వ్రాలెఁ బేరిమి దలిర్ప

గీ॥ కన్నులఅమూసి యొకయించుకయును దెరచి
కొప్పువీడంగ నిట్టూర్పు గుంపులొప్ప
చెమట చెక్కుల నుదయింప రమణునెదను
వ్రాలు నీలాల కల యధరంబుగ్రోలు
వారి భాగ్యంబువర్ణించు వారు గలరె.

చం॥ మరునిరణంబునన్ జయము మాపతఁగాంచిన చన్నుదోయిక
న్నరమణి తారహారములు, వాతెర కొప్పగు వీడియంబు, చె
చ్చెర జఘనస్థలంబున కుఁజేలము చేతుల కంకణంబులుం
దరుణి యొసంగి వీడెనని, తాను సిగన్ వెస గప్పె నుక్తమే.

కం॥ పురుషాయితాది రతులం
దరుణీమణి కన్యయయ్యుఁ దా ప్రౌఢగతిం
మరుకేళిఁదేల్చె బిల్హణు
నరయగ శాస్త్రంబుచదివి నదిహేతువుగన్.

సీ॥ బంగారు బిందెలపైఁ గెంపురవలన
గుబ్బచన్నులఁ పచ్చిగోరులొప్ప
చివురాకుపై ముద్దు జిల్కనొక్కులనంగ
కెమ్మోవిపై బలుకెంపులొప్ప
పసిడి చొక్కపుఁ దమ్మిపై ముత్తెములనంగ
చెలఁగి మోమునఁ జిఱుచెమట లొప్ప
అరవిచ్చు తమ్ములయందులే యొడనఁ
గన్దోయిపైఁ తామ్రకాంతియొప్ప.

గీ॥ చిక్కుబడినట్టి ముత్యాల చేర్లు విడిన
కొప్పు కరగిన కస్తూరి ఘుమ్మురనుచు
జారుపూదండలు విలాస సరణిఁబూనఁ
కాంత వింతగ నొప్పె నత్యంతమందు.

కం॥ ఇక్కరణి నాయకాగ్రిణి
యక్కరి గమనయును కోర్కు లలరఁగ రతులన్
సొక్కరి మన్మథు డెత్తుజి
చక్కర శిల్ నారిడించె సమయజ్ఞతచేన్.

గీ॥ తావి మిగిలి మేలి తావిపూతలవాన
కవయ మిగిలి యుండె గమ్మవింటి
దొరకు; నిద్రముంపుదొట్టినఁ గౌగిలి
సడలి నిద్రఁజెందెఁ జంచలాక్షి.

వ॥ ఇట్లు బిల్హణ యామినీ పూర్ణతిలకలు క్రీడించి పంచ
శరుఁ గృతార్థుఁజేసి సుఖంబున పూసెజ్జ నిద్రించునంత.

చం॥ అనయ మటంచు భీతిలక నాత్మల నమ్మక చెల్ల పిరలీ
యనువున మేము గన్గొనఁగ నద్దిర నమ్మద ముల్లసిల్లగా
మనసిజు కేళిఁదేలిరని మాటికి మాటికి విస్మయంబుచే
తను తలలూచెనోయనువిధంబున లోలము లయ్యెదీపముల్.

ఆ॥ వె॥ చోరుసాహసంబు సుందరి తెల్పును
రాజు వెలియనేమి యోజయగునో

యనుచు వెల్లబాటునందెనో యని పొందు
భావమూనె దీప పఙ్క్తులపుడు.

ఆ॥ వె॥ గెలిచె గెలిచె గెలిచె యలరు విల్దారయని
సంజ్ఞచేతఁ బొగడు చందమునను
మొరసె తామ్రచూడము లత్కృప్తులకు గుండె
ఝల్లుమనఁగఁ గోరె యుల్లసిల్ల.

గీ॥ మునుపు మిత్రాధికారాంతమున మహోద
యంబుఁ బూనితి దోషాకరాత్మ వృత్తి
నతడు పూర్వాద్రి సింహాసనాధి రూఢుఁ
డైనతఱి నుండరాదని యబ్జుఁడరిగె.

కం॥ మునుపటి యట్టులు ద్విజ రా
జునకుంగడచనిమె నుండఁజొప్పగునే యీ
యనువున మనకని తొలఁగెనొ
యన సద్గణ మపు డదృశ్య మయ్యెాంజగాడన్.

ఉ॥ గాంగదళత్స రోజముల ఘుమ్మను తావుల నోలలాడి సౌ
ధాంగణ పుష్పశయ్యల సుమాస్త్రని కేళుల వ్రాలినట్టి ప్రౌ
ఢాంగ నిదాఘమూర్చ్ఛ కుసు మావనతద్రుమనీడసుప్తవై
హాంగము మేలుకొల్పుచు(నహర్ముఖ)వాయువులొప్పెనత్తఱిన్,

గీ॥ లోకమునను తమము లుప్తమై చన శుద్ధ
భావమూని యొప్పె భవ్యగతిని

యుక్తమిది యనంగ నొప్పు నెట్లన హరిం
గానవచ్చు నప్పుడౌను తెలివి.

కం॥ మందేహ దేహబృంద
స్యందదుృది రౌఘ మాకసము ముట్టిన య
ట్లాదముగ రక్తభావము
మందముగాం దూర్పునందు మహితంబయ్యెన్.

ఉ॥ దగ్గఱ సూర్య రథ్యముల తాముగనుంగొని తూర్పుగట్టుపై
నగ్గలమైన కోపమున నయ్యెడ ధాతుమయస్థలంబులన్
నుగ్గుగ జేసి మింటికిఁగనుంగొనఁ జిమ్మెనొ సైరిభంబునా
జగ్గుగ బ్రాచియందు జగజంపగు కెంపువయించె సొంపుగన్

కం॥ అరుణుం డుదయించెం బ్రాగ్ది
క్తరుణీ మణి సమయధవుడు తనుగలయగ రా
శిరమున శోణమణీ మం
జరి భూషణమిచ్చినట్లు సహారక్తిముడై

కం॥ కరములఁదన్ ద్విజరాజా
దరమున నవ్వించి పాదతాడనజేసెఁ
నెరి నద్విజుడన యని ముఖ
ము రహిం కుముద్వతికిఁ జిన్నబోయెఁ మిగులన్.

కం॥ దినసాధి నాయకుండ
య్యావ సరమున నుదయమంద నందెను లోకం

బవితథ తేజము యుక్తం
బవు నిది భువనాప్తుండాతండైన కతమునన్.

కం॥ ఇనుఁడుదయించిన చక్రము
లనుపమ జీవనము బెరసి యామోదముతో
నెనసెన్ సరసులు సంతస
మునఁ కర్మఠ జనములొప్పె మునుమున్ ధరణిన్.

కం॥ అంతకుమున్నే కన్గొని
తాంతమహీధరజ బోధతాగ్యదావిద్యా
నంతరవంబుల మేల్కని
సంతోషము మదినిబొంగ సవిలాసముగన్.

ఉ॥ కన్నులఁ గెంపు మోవిపయిఁగాటుక సొంపును నిద్రమంపుమే
ల్చన్నుల గోర్ల గుంపు నరజారినవేనలి జగ్గు పెంపునున్
చెన్నగు తారహారముల చిక్కన వీడిన కోక పెక్కునున్
వన్నియఁబెట్ట పాన్పుపయి వామవిలోచన లేచె ముందుగన్

ఉ॥ వీడిన నీవిబట్టుకొని వింతగజారిన పైట లోపలన్
షోడిమియైన చన్నుగవ ముద్దులు గుల్కగ కొప్పుచక్కగా
తాడనజేయుచున్ నిమర దోట్టునఁకన్గవ కెంపు సొంపుతోఁ
చేడియ పూలపాన్పునకుఁ జెంతనునిల్చెను వన్నెమీఱగన్.

వ॥ వలువ చక్కజేసి కలికిచన్నులుచొక్క మైనరవికెసరిదిద్దు
కుబ్బురంపు కొప్పు దురిమి మొగము కొంతసిగ్గునఁ దలవంచి

మొలకనవ్వుతోడ ముద్దుగుమ్మ గురుశిఖామణియైన చోర కవీం
ద్రుని చరణారవిందంబులకు నమస్కరించి యచ్చంచలాక్షి
యక్షీణ విలాసంబున నెలరాల పన్నీటిగిండి డాకేలనమర్చి కేళీ
మందిరంబువెడలె నంతటనతండును తగురీతి నిర్గమించి కాలోచిత
కృత్యంబులు నివర్తించి యెప్పటియట్ల నిజకార్య కారియై
ప్రవర్తించె.

కం॥ ఆ చోరకవీంద్రునితో
నాచంద్రార్కస నిరంతరానందము పెం
పైచిత్రమంద మించగ
నాచరితతదీయసేవ నై యొప్పారెన్.

ఉ॥ చండ భుజాబల ప్రబల శాత్రవభూరుహ దావవహ్ని కో
దండ ఘనా ఘన ప్రకటదానకళా పరిపోషితార్య స
త్పండిత మండలార్థిగణ భావభవాభ నిజాంగ సౌష్ఠవా
ఖండవిలాస భాసురమృగప్రభు సుక్రమ విక్రమ క్రమా.

కం॥ నిరతాన్న దాన కలనా
పరతంత్రవి చార చార వర పర తంత్ర
స్ఫురగా హార షడ్గుణి భా
సురశాస్త్రధురంధరత్వచుంచుష్ఠేనా.

వినుత సుగుణ జాలా విశ్వ విశ్వైకపాలా
మనసిజ సమ రూపా మానవేంద్ర ప్రదీపా
కనకకుధర ధీరా గర్హ్య వాచావిదూరా
వనజభవమసీషా వాక్య నైపుణ్య భూషా.

గద్య. ఇది శ్రీమదరవిందనాభ పదారవింద మిళిందాయమాన
మానస భారద్వాజ పవిత్రగోత్ర చెన్నూరు
రామచంద్రకవీంద్ర పుత్రాంధ్ర గీర్వాణ
భాషాకవితా సుమనోద్రిశోభనాద్రి ప్రణీ
తంబైన శృంగార సుధాసముద్ర
పూర్ణచంద్రోదయంబను
మహా ప్రబంధంబునందు
తృతీయాశ్వాసము.

మంగళము.

శ్రీ శుభమస్తు

శృంగారసుధాసముద్రపూర్ణచంద్రోదయము.

చతుర్థాశ్వాసము

కం॥ శ్రీలావణ్య పయోనిధి
వేలాయిత మోహనాంగ విలసిత రమణీ
కేళీ ప్రవీణ సత్పరి
పాలక శ్రీ గుమ్మడంపు పాపయ్య నృపా.

వ॥ అవధరింపుము.

కం॥ ఈరీతిని నక్తందివ
మా రసికాగ్రణిసుఖైక యత్నుండై శృం
గార రస బ్రహ్మానం
దారూఢిని కన్యతోడ నలరుచు నుండన్.

వ॥ అది యెట్లనిన యోగ్య సమాగమంబు జన్మాంతరీయ సుకృతఫల భాగ్యంబునంగదా యది గావున నభ్భవప్రభావుండు భావభవ విభవ కళావిశేషంబులగు స్పృష్టక విద్ధావ ఘృష్టక

పీడన లతావేష్టిత వృక్షాధిరూఢ తిలతండు లక్షీరనీరోపగూహన జఘనోప శ్లేషస్త నాలింగనంబులను నిమితక స్ఫురితక ఘట్టిత తిర్యగాఖ్యపీడిత విఘటితోత్తర సంపుట స్పర్థ ప్రాతిభావ్య శాయికా చుంబన ప్రముఖ ఛుంబనంబులను ఛురితార్ధ చంద్రమండలక మయూరపద శశప్లుతోత్పలదళ ప్రభృతి నఖక్షతంబులను గూఢక చూనక ప్రవాళమణి తిలకమణి మూల బిందుమూల ఛిన్నాభ్రిక మండలాకృతి యుతకాల చర్వితాది దంతక్షతంబులను పురుషాయితోత్తానవ్యానతాదికరణంబులను, చంద్రికాంత సౌధోపరి భాగంబులను సాంద్రచంద్రశాలాంతరంబులను కుసుమితారామాంతర్వాసంతికా నికుంజంబులను లామజ్జక మంటపంబులను ససారస కాసార సమీపరమ్య ప్రదేశంబులను స్వచ్ఛంద కందర్ప నిగమాంత రహస్యంబులు కోమలాస్యకు లక్ష్యప్రధర్శనంబని రమియింపం జేయుచు విలసిల్లుచుండె నంతట కొన్ని దినంబులకు.

మ॥ ఒకనాఁడా మదనాభిరామ నరనాథోత్తంసుఁడానంద సం
 వికచస్వాంతతఁ చంద్రశేఖరుని తా వీక్షించి యేకాంతమం
 దోకవాక్యంబువచించి చోరకవి యేయుక్తిన్ మదీయాత్మజన్
 సకలార్యస్తుత సాహితీ నిపుణ విజ్ఞానందగం జేసెనో.

గీ॥ పుత్రినైనట్టి యామినీ పూర్ణతిలక
 నాటనుండియుఁ గావ్యముల్ నాటకములు

మఱి యలంకార మదనాగమంబు లేమి
చదివెనో యిప్పుడు పరీక్ష సలుపవలయు.

కం॥ నారీమణి రామాయణ
పారాయణమున తదర్థ పారీణతఁ బెం
పారిన నామది సమ్మద
పారావారమున దేలు బవ్యమనీషా.

చ॥ అనవిని చంద్రశేఖరుఁడు హార్దమునన్ మదనాభిరామ చం
ద్రున కనియెన్ నరేశ్వరగురుస్థితి విద్యల నభ్యసించు భా
మిని కడకొక్క దూతికను మీరలు బంపి తదీయ కృత్యమే
పునవిని యంత బిల్హణుని బోటిని బిల్వగఁబంపఁగాఁదగున్.

చ॥ అన మదనాభిరామ నృపుఁడౌనని చెంగటనున్న సత్యవా
దిని యను దూతికిట్లనియెఁ దీవ్రముగాఁజని చూచిరమ్ము బి
ల్హణకవియొద్ద కావ్య సుబలామణి తాఁ దెరచాటు జేసి యె
య్యెడఁబఠియించుచున్న యదియంచితరీతి నెఱుంగఁగావలేన్

కం॥ అనుచు సెలవిచ్చి పంచిన
చని వేగమ దూతి యపుడు చదువులబడిలోఁ
గనరామి వారు, కన్యా
మణియంతః పురముఁజొచ్చి మచ్చిక తోడన్.

సీ॥ నవరత్న కనకాసనమున బిల్హణుఁడుండి
తన తొడమీఁద సుందరిని నిల్పి

కస్తూరి తిలకంబు సిస్తుగా నుదుటిపై
దీర్చి చెక్కుల నేర్పుదేట పడగ
మకరికాపత్రి నిర్మాణంబు జేసి చ
న్నులమీదఁ గాశ్మీర మలఁది సిగను
పూదండలుంచి యొప్పులకుప్ప యొప్పౌనె
మించుటద్దముఁ గాంచుమంచుఁబలుక

గీ॥ మొలకనవ్వునవ్వి లలన యందముఁజూచి
యిచ్చమెచ్చి కౌగిలిచ్చియతని
మోవినొక్కి సొక్కి మురిపియుచు నుండఁగ
జూచె రాజమాతి చోద్యమంది.

ఉ॥ చేరగవచ్చి బిల్హణుని చెంగటనిల్చి తదీయపాదపం
కేరుహముల్ భజించి నృపకేసరి పుత్రికయుక్త రీతి పెం
పారగగాంచి యమ్మ ముదమందగనేనిను గాంచవచ్చితిన్
చోరుడు విద్యఁ జెప్పుతరి చూడగఁ గోరితి నామనంబునన్.

కం॥ చోరకవీంద్రులు వీరే
వా రమణీ మేలెయింత వారలతో నీ
పీరీతి నుండఁగంటిన్
ధారుణి గురుసేవ ముఖ్య ధర్మముగాదే?

గీ॥ అనుచు సొల్లుంత నంబాడి యాకుమారి
తోడ తాత్కాలికో చితోక్తులను బలికి

తానువచ్చుటఁ జెప్పక ధాత్రిరీతి
నంతనాజ్ఞాప్తమైదూతి యరుగఁ దెంచి.

మ॥ జననాథాగ్రిణిఁ గాంచి యుల్లనియె వాచాప్రౌఢిచే సత్యవా
దిని జోహారు నరేంద్ర జెప్పెదను మద్వృత్తాంతమట్లాజచే
తను కన్యామణి యింటికేగియట విద్యాహృద్యసంబంధ బి
ల్హాణచం... స్యలు లేమినవ్వలికి హేలంబోవగా నచ్చుటన్

వ॥ ఒక్క... ...నుయాసనంబున బిల్హాణుండు, తనతోడపయి
పయిదలినిడి ...లం...కారంబొనరించుచున్నవాడు. క్రీడావతియును
సరస సల్లాపంబుల నున్నయది. ఇదియున్న తెరంగు విన్నవించితి
నన్యథాకథనంబు, స్వామిద్రోహంబు గదాయని, సత్యవాదిని
సత్యంబుగాబలికిన ప్రభుశిఖామణి కటకటంబడి, చంద్రశేఖ
రుండును, తానును యామినీపూర్ణతిలక ...వాణంబునకు జను
చుండె, నంతకుమున్ను కన్నియ మాతీ, నిర్గమనాంతరంబున, బిల్హా
ణుండు, తానును రాజదూతికాగమనంబు రాజాగమన హేతుక
రంబుగా శంకించి చోరు నిజవాసనంబునకుంబంచి ననాథ్వసయై
యుండె నత్తఱిద్వారికంచుకీ సంచయంబువచ్చి, యచ్చంచలాక్షికి
నరపతిజనుదెంచుట యెఱింగించిన కించదంచత్సంరంభయై యెద
నేగిమ్రొక్కిన నక్కవలయేశ్వరుండు, క్రోధంబున శోణారవింద
నయనంబుల నయ్యంబుజాక్షీముఖాంబుజంబువీక్షించి, పంచశరశర
ప్రేరిత సంభోగచిహ్నంబులగు నఖదంతక్షతాదికంబు లవలోకించి
కించిచ్చల దోష్టుండై యిట్లనియె.

మ॥ తనయా రాజకుమారులన్ విడచివిద్వాంసున్ గ్రహింపంగ నీ
మనసెట్లొప్పెను రాజకన్యవుగదా మర్యాద యానా ధరన్
వినవేపెద్దలు జెప్పుచుందురుగదా విద్వత్సుదారిద్ర్యతా
యని తద్వాక్యముదగ్ధమయ్యెనుగదా హాయేమిసేయందగున్

శా॥ బాలా బిడ్డలను చెంగటంజనుపుచో బాధింపగాఁ జేసితిన్
వాలాయగంబునేఁ దిరస్కరణిశేవన్ మధ్య భాగంబునన్;
ప్రీలెన్నాహృదయం బెఱుంగగను; పుత్రీ నేటికీరీతిఁగా
వ్యాలంకార కళాగముంబులను, నభ్యాసంబుఁ గావించితే.

కం॥ చోరుండీతఁడు జారుఁడు
తీరని కోరికలఁగూర్చి ధీరుండయ్యెన్;
మీరీ కార్యం బేటికి
గా రచియించితిరి జగతిఁగలదే యిటులన్

కం॥ తనయా నీపయిమోహము
నినుఁ జంపగనీదు; ధరణినిర్జర వరుఁడీ
యనువున నిను గావించెనొ
వెనుదీయక శిక్షఁ జేసి విడచెదవానిన్

కం॥ తెరచాటున నుండియు భూ
సురునికి నీకెటు మొదల చొప్పడియెను ? మ
ర్భరమయ్యెఁ కార్యఘటనా
సరణి యథార్థముగఁ జెప్పుసరసిజ నయనా

గీ॥ ఇట్టిదుష్కార్య మొనరించి తీవ్రమిగుల
నపయశము దెచ్చితివి యోర్వ నగునెనాకు
చంపవలెనిన్ను; బాలవు చాలమమత
గలదునీమీదఁ బుత్రివి గాన తెగను.

ఆ॥ వె॥ అనిన ధీరగాన నయ్యామినీ పూర్ణ
తిలక తండ్రితోడఁబలికె మేఘ
మించుకంత సూర్యునెనసి కప్పినమాత్ర
నలిన రక్తయగుచు నవ్వకున్నె.

గీ॥ పుడమి మల్లీమతల్లి సంపుల్లయయ్యుఁ
గంట కాంక్రాంతమైన భృంగంబుజనదె
పల్లవిత వల్లికిని కుజతల్లజంబు
చెంతవసియించి విడువంగ చిత్తమిడునె.

కం॥ అన భూపుఁడుగ్ర కోపం
బున మంత్రినిగూడి తీవ్రముగఁ దాఁజావడికిన్
జనుదెంచి చోరుఁబిలువం
బనిచిన నతఁడేగుదెంచె భయకంపితుఁడై

వ॥ కనుగొనల నవల కణంబులు గురియనతండ తనికిట్లనియె.

ఉ॥ చోరుఁడ నంచునేనెఱుగ శుద్ధధరామర వంశకోటిలో
ధీరుఁడవంచుఁ గన్నియకుఁ దేశవ శిక్ష యొనర్పుమన్న నీ

వీరహిం చోర కృత్యమున నేక వినింద్యత నంది మత్తనూ
జా రమణత్వమూనితివి జారతచోరత నీకు నబ్బెనో?

గీ॥ జారచోరత్వములు గల పూరుషులను
దండనము జేయవలె రాజధర్మమందు
నీవు శుద్ధాంతమునఁ గన్యనియమ మిట్లు
భగ్న మొనరించితివి దుష్టభావమూని

వ॥ కావున వధ్యుండవుగదా యని ధార్మికులవలన ధర్మశాస్త్ర ... బట్టి విచారించివధయని నిర్ణయించి తలవరులంబిలిపిం చోరునప్పగించి తలవరులారా యితడంతఃపుర ద్రోహంబుజే వధ్యుండు వధియింపుఁడనిన, వారునమస్కరించి దేవా నిగ్రహ నుగ్రహ సమర్థత్వంబు నీయందెగలదు విమృశ్యకారిత్వంబు నిశ్శ్రేయస సంపాదకంబుగదా దేవరకొప్పెను ధర్మంబుపన్యసిం వారమె, విజ్ఞాపనంబు జేసెదము కావున విచారించి సెలవిమ్ము నవుడు, వధ్యస్థలంబున నితడుసేయుచున్నయు పలుకు పలుకుల మా కెరింగించి తదనంతరంబు వధియింపుఁడని బలికిన వా చోరునిం బరివేష్టించి చన నప్పుడు రాజమార్గంబునందు.

గీ॥ కటకటా బిల్హణునకిట్టి కష్టవృత్తి
వచ్చెననువారు కర్మకిస్వకృత ఫలము
నరయుఁడనువారు నిత్యభ్రియఃపతనని
దానమనువారు చూచుచో తరతరంబు

కం॥ తలవరు లతనిఁ వధ్య
స్థలమునకుం దోడుకొనుచుఁ జని ఖడ్గంబుల్
ఝళిపించిన కలకల నగి
విలసితగతి వెలయునట్టి విప్రునిఁ వారల్

కం॥ తలనఱికెడి తరినేటికి
కలకల నవ్వితివి దీనికారణమేమో
తెలియఁగఁ జెప్పుమటన్నఁ
దలవరులకుఁ బలికె నతఁడు తథ్యముగాఁగన్

కం॥ తలవరులారా వినుఁడీ
జలజానన మీననయన చామీకరకుం
భలసిత కుచ నామది లో
పలఁగానగ నయ్యె పుణ్యపరిపాకమునన్

కం॥ మోహన విద్యయె చక్కని
దేహము ధరియించి నృపతితిలకాత్మజయై
మోహింపఁ జేసె నిట నా
దేహము రక్షించుమనుచుఁ దెలిసితలఁచెదన్

కం॥ అనినన్ తలవరులారిం
గనియింకె ముహూర్తమాత్ర మాగెదము మఱిన్
వనజానన భావింపుము
ఘననిశ్చలబుద్ధి చోరకవి యనిన వెసన్.

వ॥ అంతట నిశ్చలచిత్తుండై, చోరకవీంద్రుండు నిరంతర స్వారాధ్యమాన దేవతగా రాజనందనను, భావించి శాక్తేయ మత చక్రవర్తి గావున పూర్వానుభూత విలాస చేష్టల వర్ణింపం దొడంగె నది యెట్టిదనిన.

ఉ॥ చక్కని జాళువాపసిండి సంపెగదండల రీతి గోరమై
చొక్కపుగన్నుదమ్ములను చోద్యపుదారను జిల్కు తేజి రా
జెక్కెడుముద్దుమోము సొగసీయగ నిద్దుర లేచి నట్టి యా
చక్కెరబొమ్మ నెంచెదను సర్వశాస్త్రపరిశ్రమ విద్యకై వడిన్

చం॥ పరుసపుదమ్మి దుద్దుగతి భాసురమై నవరోచనంబు చే
విరచిత చిత్రకంబునను వింతగఫాలముగల్గి మత్త భా
వరుచిర ఘూర్ణితంబయి విభాసిలుచున్ నవదృష్టిగల్గు సుం
దరతరుణీ ముఖంబు (నిదె నామది నిప్పటికిన్ దలంచెదన్.)

చం॥ ఉపరతిలోశ్రమాధికత నూరిన చెమ్మట నీటిబొట్లు ము
త్యపుసరులొక్కచొక్కమగు తెల్విఁ యొసంగఁగ జెక్కుటద్దముల్
చపల సువర్ణకుండల విశాలచకచ్చక దీప్తిఁగప్పు ని
క్కపుసొగసూను కన్నియ, మొగంబుఁదలంచెదనిప్పుడున్మదిన్

ఉ॥ ఆరమణీ శిరోమణిని యారాజవరాలిని, యాలతాంగినిన్
యారుచిరాననాంబురుహ నక్కట కన్నులఁజూడ కెట్టు, నీ
తీరున కాముబాణముల తేకువ దూలిన మేనుచల్లనై
యూరట గాంచువాడ నయయో విధి, యింకిట నేమిసేయుదున్

ఉ॥ చొక్కపు జవ్వనిన్ గులుకు-చోద్యపుగుబ్బల యుబ్బుగల్గిపెం
పెక్కిన ముద్దుగుమ్మను సమృద్ధశరచ్ఛశి సుందరాననన్
మక్కువ కౌగలించి ముఖమంజుల పద్మమొకింతయొత్తినే
చక్కెరమోవిపానకము చాలకదావఁదలంతు నిప్పుడున్

చం॥ అలరుల పాన్పుమీద చెలి యల్కను పల్కకనొత్తిగిల్లినన్
బలుకకవీవనన్ విసరిబాగుగ కమ్మలనుంచు చేష్టనే
(వలచితమిన్ మృదూక్తులనుబల్క వికాసికనవ్వ భామినిన్)
దలఁచెదఁగాక యేమిటికి ? దైవముకూర్పుము రాజకన్యకన్.

చం॥ కులుకుమిటారి యుబ్బురపుగుబ్బల యుబ్బు వినీల నీలమం
జులకుటిలాలకంబులను చొక్కపుమేల్జిగికొప్పు నొప్పుత
న్నులబురణించుకన్నుగవ ముద్దు మొగంబునుమోవి కెంపుసొం
పులుగులుకంగ నొప్పు [illegible] దలంతుగురూక్తి కైవడిన్

చం॥ పరువపుమల్లెమొగ్గల నెపంబులుబల్కెడు చొక్కమైన ప
ల్వరుస,యొకింతపొడ్డముగవచ్చు జూచెదుకన్నుదోయి యు
బ్బురపుమిటారిముద్దొసగుపున్నమచందురుగేలిసేయు సుం
దరిమొగమున్ దలంచెదఁ కృతజ్ఞుని గీతిఁబగోపకారమున్

చం॥ కలకలనవ్వుచుందురుని గందగజేసెడు కొమ్మమోము నూ
ర్పులకరుదెంచుతు మ్మెదలపొంకపుమోహితల,కించుకంత యొ
ప్పులదోర పూపుగోలలను పొల్పెసలారుచు వెల్లనైనఁ చె
క్కులఁకనుదమ్ములన్ సొగసుగుబ్బలు నటించుఁదలంతునాత్మలోన్

చం॥ ఎడమ భుజమ్ముమీద నొకయించుక జారెనకొప్పు
విడిబడి ముద్దుగుల్కనొక వింతగమర్మముమీఁదఁ జేఁ
నిడి నిరతిన్ మరుల్ కొలుప నెప్పుడు, తప్పకనన్ను జ
తడబడనట్టి (నాచెలినె దన్ దనివోవఁదలంతు నిఁ

చం॥ లలననొకర్తుగూడిన విలాసముతోఁ జెలికేను మొ
తలతలమంచు దోఁచుచును తత్తరపాటున బోవఁగ
చెలిమిని బట్టసిగ్గుకొని చెక్కుల గన్నవ నీరుజారగా
వలదనియుబ్బడించి చను వామ విలోచన నెంతు నె

చం॥ అలసిరతాంతమంజు సొగసైనకనుంగవ ద్రిప్పిమూ
ద్దులవగచిన్ని యూర్పులను, తొల్లిటిజగ్గుడొలంగి
తళుకుమిటారి తెల్వియు, నితాంతమనోహర ఘర్మ
కులుకువగల్ ధరించు నల కోమలిమోముఁ దలంతు

మ॥ అపరాధంబానరించ లేదనుచు నేనత్యంతమున్ శ్రీగ
సిపదద్వంద్వము మీద వ్రాలినను గాసిన్ దైవమాం
ద్దపు కెమ్మోవిమెఱుంగుటూర్పులకు గందన్ కంత స
శు పయస్త్వంబున బల్కకుండుసుదతిన్ సుశ్రోణినే

చ॥ తమి వలిబట్టె చీర మదిఁదత్త గమందు చు. వే నితంబ
బముపయి సిగ్గుసిగ్గు తడబాటున జాణతనంబుజగ్గు
దముడగసందడింపఁగర తామరసంబున గప్పికాను
హాము, నతనాభి యందునొకహస్తమునుంచి వ

ఉ॥ అద్దములోన మదప్రదనఖాంకితమైన మొగంబుచూచుచో
ముద్దియ వెన్క నేనొదిగిపోయిన నీడ యొకింతజూచి నా
యొద్దనె యుండె నీతఁడని యుల్లము ఝల్లన సిగ్గుజగ్గునన్
క్రొద్దివసంబు జంకుగల కోమలి నిప్పటికిం దలంచెదన్

చం॥ మొగమును తమ్మివాసనకు మోప్రియుచు వచ్చెడి మేటి తేటులన్
సొగసుమిటారి పద్మమునఁ జోపుచు మించులమించు తళ్కు బె
ళ్కుగలకనుంగవన్ వగనుకొంచెము వంచుచు ముద్దుగుల్కుచున్
జిగిగలవింత వాసనలఁ జెల్వగు చెల్వను జూతు నెమ్మదిన్

ఉ॥ ముందర వెన్కపార్శ్వముల మోసలముంగిట నింటిలోన వం
దంద చొకాటపుం బసిడియందపు మోమున నడ్డజూపుచే
సుందరమైన కన్నులొక యబ్బురపుం వగఁ గుల్కజాళువా
యందెలుమోయగా దిరుగు నాయువరాలి విరాలి నెంచెదన్.

చం॥ అలుకను కేలుదమ్మి మొగమందిడి నేఁజనుదెంచు దోవఁదా
దలకక చూచుచుండఁగని తల్పుమఱుంగున నేనుడాగ ము
న్దలదొరరార దాగెదవు దొంగవలెన్ భళిరాయటంచు న
న్గలరవవాక్కులన్ బిలుచు కామిని నిప్పటికిందలంచెదన్.

చం॥ చికిలిమెఱుంగుసవ్వలను చిక్కనివేల్పుల బువ్వతీపులన్
చకచకలీను కెంపుగల చక్కనిమోవిని ముద్దుగుల్కెడ
ప్పకరసపేలవంబులగు భామినిమేలపుమాట లేను త
ప్పకమదిలోననిప్పటికి భావనజేసెద బాపురేవిధీ.

ఉ॥ తీరుగఁ జెక్కుటద్దములఁ దీర్చినకస్తురి పత్రరేఖలు
తోరపుమంచిగంధమున దోచినజగ్గొకకాంతవింత
నేరుపుకన్నుదీప్తియు నిబ్బరపుంజిగి గబ్బిగుబ్బ
బ్బారుటగల్గి నిచ్చలుసముజ్జ్వల మాచెలిమోము

చం॥ తడవుగ నేను బోనితరి తాళగలేకను మారుబారి
గడుసరియైన యొక్క చెలికత్తియతోడుత వచ్చిచ
పడకగృహంబు దాపునను పల్మరునవ్వుచు నంత న
లిడుచుహాసించుచు న్వెదకు నింతిఁ దలంచెద చాల

చం॥ మదనునియిల్లుజూతునను మక్కువఁజొక్కపు
మదవతి యోరమోమునను మాటికి మాటికి న
లుమటుమిటారి గుబ్బకవ యుబ్బునకొనువడంక
గదలగ గోకిసిగ్గుగొను కామిని నిప్పటికిఁ దలం

చం॥ బిరబిరవింతగావలపు పేరిమివాలి జొచ్చివచ్చు
తెరగోకయింతగాంచుచు నలిత్వరితంబునఁ కన్ను
ద్దురనటియింపనేను చెయితోడుత మెల్లనమేను
క్కరఁబులకించిలేచినగు కామినినిప్పటికిం దలం

చం॥ చాలును చాలురాకుమని జాణతనంబునఁబలి
మేలములాడుచు న్వలపుమిక్కిలి గల్గుట నన్ను
దాళగజాలరాయని నితంబము మెల్లన తానదా
దోళనమాచరించు నలతొయ్యలి నిప్పటికిందల

చ॥ కలకలనవ్వు మోమున జగాతలసంబుల మేడమీదటన్
చెలియలతోడ కూటముల సిగ్గరిముచ్చటలాడు నంతనా
గాలికిడెమై న నన్నుం గనియమ్మక చెల్లయటంచుం జూపు గో
ల్పలవెగడొందు వారిగని లజ్జనునిల్చిన యింతినెంచెదన్

ఉ॥ నిద్దుర లేచి వెన్కకజనిక్కుచు మేన్విరుపిల్లుజేయుచున్
దిద్దినకొప్పునీడి యొకతీరు వగల్గులుకంగ రంగుగా
కొద్దిగవిప్పితిప్పి కనుగొంచును కన్నుల మోవిగంటులన్
తద్దయుజూచిచూచి నగు తన్వనిచిత్తములోం దలంచెదన్

ఉ॥ నేరముజేసినాదుననుు నేరుపుమాటల బుజ్జగించినన్
తీరనికోపమూని యటుద్రిప్పును మోమొకరాతిపుల్కలన్
తోరపుమేనినిండ తమిదొట్టగం కౌగిటంజేర్పవచ్చి వ
ద్దోరియటంచు దున్నహా మిదోయున బల్కెడికల్కనెంచెదన్.

చ॥ విరచితనిద్రయయ్యు వతివేగమె లేచియు చేతులెత్తి మే
న్విరచుచు, నావలించు నెడ పంతగుచొక్కపుటూర్పువాసనన్
తరుచుగవచ్చి ఝుమ్మను మనభ్రమరభ్రమ దభ్రవిభ్రమ
స్ఫురిత మధువ్రతాచలిత శోభితనేత్రను కాంతనెంచెదన్.

చ॥ చెలియలతోడ ముచ్చటలు చెప్పగ నేగితురించివోయింక
న్నులుకదియుంగమూయుచుగనుంగొనువారలు చెప్పమెవ్వరే
చిలుకల కొల్కిపీరన వచింపనొయమ్మయొనుంగనంచుం జె
క్కుటు బులకింపగా నగిన కోమలినిప్పటికిం దలంచెదన్.

చం॥ మెలపున మోవినొక్కి తగుమిక్కుటమై నను గౌగలించి కో
ర్కులనల [illegible] బైకొనిన(గొంకక మేన్పులకింప సిగ్గు త
న్నలమిన యూర్పు దీపమొకయింత చలింపక? కర్ణభూషణో
త్పలమున ముద్దులేనగవు దాచిన యాచెలియం దలంచెదన్.

చం॥ కలకలకంఠ కంఠముల గాదనుపల్కులు చొక్కమైన యం
చలనడపించజాలునడ చక్కనిపున్నమ నిండుచందురుం
గలలడగించు మోమును శిఖండి శిఖండము కట్టగట్టి వే
నలి. పగడంపు మోవిగలనాయక నామది నెంతు నెప్పుడున్.

చం॥ గమగమతెమ్మె తావిసమకట్టెడి మోమున నాదుమోవి తా
తమినిడిపూవుగోలలను, తాపమునొందిన మేను మేను తో
సమముగ బిగ్గకౌగిటను, జారగనీకను పాన్పుమీదటన్
రమణముసేయుచున్న వలరాయనియింటి నిశాని నెంచెదన్.

ఉ॥ రమణులతోడగూడి వలరాయని పూజకువచ్చి చొక్కమై
గమ గమమంచుతావులను గ్రిక్కెడు కేళివనంబులోన మే
లముబచరించు నన్నుగనిలాతిది యీచెలికత్తె రాకు పో
సమయము గాదటంచు, కనుసజ్ఞల జేసిన కొమ్మ నెంచెదన్.

చం॥ కులుకుమిటారి లేనగవు కొంచెమువంచుచు, దిప్పిచూచు, ము
ద్దుల కడగంటిచూపులను తోరపుపయ్యెద జార గబ్బిగు
బ్బలవిడిబడ్డ కుందనపు బంగరుకంగులు పూవుదేనె వా
నలుగురియించు పల్కులును నాపయి.గుప్పిన జాణ నెంచెదన్

ఉ॥ ముద్దుగ నున్న దోయియరమూయుచు చేతులు కంకణంబులన్
రద్దొనరింపగా బాహులు రమ్యభుజంబులు మాటిమాటికిన్
నిద్దపు కాంతి చన్నుగవ నేర్పున వంచుచు వేరితో జెవిన్
తద్దయు జేయి గోకుటల దంభము నన్ గను కాంత నెంచెదన్

చం॥ కులుకులమిటారి గబ్బిచనుగబ్బలు బంగరు నీరు పైటపై
జలువ వళిత్రయంబుపయి చిందులుదొక్కగ ముద్దుటాకృతి, చే
తులు వెసనెత్తి మేన్విఱచి తోరపు పాక్కిలి గానవచ్చు నే
ర్పుల ననుగారవించు పువుబోణిని నెంతు మనంబులోపలన్

చం॥ సురతవిశేషకాలముల సూత్రితపుత్రిక చంద్రమొంది దు
ర్భరజఘనాతి భారమున రమ్యశరీరము వాడ చొక్కమా
మదనిగ్రహంబు సొంపులసమానతగాంచగ కొంతమూయుచున్
దెఱచుచు కన్నుదమ్ములను తేకునవన్గను కాంతనెంచెదన్.

ఉ॥ తిన్ననిగాలిచే గదలుతీవగతిన్ గనుపట్టి పల్కులన్
క్రొన్ననవింటి రాజు చెలి గోటను మీటెడి వీణమ్రోతలన్
సున్నగజేయు నాగరిత సుందరమధ్యమ కామ దామ సం
పన్నసరోజ చంద్రముఖి భావములోగనుపించు నిప్పుడున్

చం॥ అలరి మిటారి తమ్మి మొగమందలి తావికి వచ్చి ఝుమ్మనన్
తొలగని తేటి మొత్తముల తొట్రిలి బెగ్గిలి హుంకరించు చే
తులు విదిలించి తోలుచు నెదుర్కొన జాలక విహ్వలాంగియా
చిలుకలకొల్కి ముద్దువగ చిత్తములోపల నెంతునిప్పుడున్

చం॥ తరగక ముగ్ధ్మగ నయిన తెలుగుమున బెగడొందు సుందరిన్
తరుణిని తన్విమత్త సుభతపింగ రమ్యకురంగలోచనన్
సరససుగంధమాల్య మణిచారు భూషణముల్ ధరించుచున్
బరగినహంసయానను శుభమ్యాశి నిష్పటికిందలంచెదన్

చం॥ బలసిన గబ్బిగుబ్బలను పైటదొలంగిన జక్కసేయగా
దలచియొకింత వింతవగదార్చెదు చొక్కపుకుందనంపు గా
జులుచెయిసాచబూనుటరి సుందరి శంకనటించి బల్కునా
పలుకులువించు నవ్వ్యకలభాషిణి నిష్పటికిన్ దలంచెదన్

చం॥ కులుకుమిటారి గబ్బిచనుగుబ్బలవంగిన ముద్దుగుమ్మను
జ్వలనవనీలకుంతలను చంద్రనిభానన యౌవనాఢ్యమం
జులకనకాంగి రమ్యతరశోణ మణీనిభదంత వాసి నే
దలచెద నిద్రిమాపుగల తన్విని మన్మథ వైజయంతికన్.

చం॥ తళతళ కాంతిచే మొనల దంతములు జ్వలమైన మొల్ల మొ
గ్గలగెలువంగ మన్మథుడు కార్యమువచ్చిన వేయుతమ్మిపూ
ములుకులుజూపులన్ జలజమున్నెరిగొప్పున ముద్దుగుల్కుసొ
క్కులసుఖయింపగోరియనుకూలముబల్కెడుకల్కినెంచెదన్

చం॥ కలితరణన్మణీలసిత కాంచనకంకణముల్ కరంబులం
జెలువువహింపజందురుగ్భిశింపగజేసెదు మోముదమ్మిమ
ద్దులుగులుకంగ కూటమునిదోచిన సౌఖ్యనకన్నుమూసి మి
క్కిలి మదలోల సొంగియగు కీరమృదూక్తి నినెంతు నెమ్మదిన్.

చ॥ పగడపుఁ గోళ్ళమంచమున పానుపుమీఁదను బన్వళించి సం
పగిపుప్పొదింపు బాల్చి కరపంజరమందొక పికమేళవిం
చిగళరవంబులన్ గరగఁ జేయఁగఁ బాటలు బాడుచున్నదిన్
చిగురుకటాక్ష జోకలు చివ్వను గోరెడి కాంత నెంచెదన్.

ఉ॥ బంగరుదండి కుండలనిపంబుల బల్కెడు చన్నుదోయి, ర
క్తాంగుళిమధ్య రేఖల హొయల్గలచేతులు భీతపూత సా
రంగవిలోచనంబులు నిరంతరముస్న్గధ బాణపద్ధము
ద్ధాంగ మణీయమై చలితమైనవలగ్నము బింబసన్నిభా
భంగవిలాసితోష్ఠమును బాటిలుపాటలగంధి నెంచెదన్

ఉ॥ వేడుకమీర బాడిగురువిందపు పూవులబంతికీలు ము
ద్దాడగ నేటవాలుగ సెయల్గలముత్యపు పేర్లుదాల్చియున్
పోడిమిమైన నెమ్మొగము పున్నమచందురు మీరఁగల్మి పూ
బోడిని గెల్చు చక్కదనముంగల యంగన నెంతు నెమ్మదిన్.

చం॥ మరుడను మావటీడు, నను మత్తగజంబుగ నెంచిచూపనే
గురుతరశృంఖలంబున నకుంఠితబంధము గల్గునట్లు దు
ర్భరకదళీ నిభంబులయి పాటిలుసక్థుల పెద్దమోములన్
దిరవుగ గట్టివైచె పసమేమివృథోక్తుల కాంత నెంచెదన్

చం॥ వదలడుగా సదాశివుఁడవశ్యమునిప్పటికిన్ విమంబు తా
ముది కమఠంబు నేటికిని మోయుగదాధర వాహినీశుడున్
కుదిరి చెగాదె యిప్పటికిఁ గుక్షిని బాడబవహ్ని యట్టులే
గదయొక కార్యమొప్పిబుధ కాండము పాలనసేయు నెప్పుడున్

ఉ॥ మేనొగి పంచతండదనగ మేళనమొందును దత్తదంశకాల్
నేనొకవిన్నపంబు విధనికొనరించెద మ్రొక్కివేడ్కతో
నానలినాక్షి వాపి జలమా చెలియద్దము నగ్నియామ్యగాం
కానన యింటిముందు చదలాసతి చామరముండు వాయు, వా
సూనసుగంధ దారినిల సుస్థితిచే నిలసిలుగాన్పతన్.

వ॥ అనియిట్లు బిల్హణుండు వింతింపు మాడ నంతకుమున్న
యంతఃపురంబున.

చ॥ గురువగుబిల్హణున్ నృపుడు కోపమునిల్పక చంపుమాచుఁ జె
చ్చెరసెలవిచ్చి పంపెనని చేడియ చెప్పగ కన్యమేనుతా
నెరుగక, గుండెఝల్లుమన నేలను గూలను పొర్లిపొర్లి ని
బ్బరమగుమూర్ఛ నొప్ప నశుభప్రభమూర్ఛిలి లేచియిట్లనున్

ఉ॥ హారమణీ ప్రసూనశర హా కవిశేఖర హా మనోహరా
హా రమణీయ వాగ్విభవ, హా చతురానన వాణి చంద్రమా
హా రసికావతంసవర హా జగతీపతి వారవందితా
హా రతిజానిశాస్త్రచణ, హా సుమభూషణ హా హా బిల్హణా.

శా॥ ప్రాణేశా తెరచాటునన్ సకలశాస్త్రాభ్యాసముం జేసి, నీ
ప్రాణంబుల్ గొనజూచితిన్ గురుఁడవున్ బ్రాహ్మణ్యగణ్యుండవున్
ప్రాణంబుల్ త్యజియించెదన్ జగతిలో బ్రహ్మఘ్నతాదోష, మ
వ్వాణీజానియు నేయ రాదనుచుఁ బ్రాబల్యున్ లభించుంగదా.

క॥ యేటికినిన్ను జూచితిని యేటికినిపయి మ్రగ్గుకొంటి, నీ
వేటికినన్ను గోరితిటు లేటికిఁ గూటమియయ్యె రాజతా

కిటినిట కేటికి నిద్దరజూచె నాపె, తా
రాజునకు, నేటికిఁజంపఁదలంచె నాతఁడున్

నిముష మైనా
ప్రాణములు నిల్పదగునా యుస్సీ
లయెత్తుక నే
రుగంగ నేర్తు నన్యాయముగను.

సేవజేయుచు
చదివి దేహాధనములు వారే
రినఁదానా
ఁదగునని స్మృతి తెలుపుంగాదే.

జంపింప నిపుడు జేసి
న నీవింత తెరఁగుగలదె
ము విడచెద దేవనిన్ను
నిలువుమీ కోపముడిగి.

నె యారీతి దైవనియతి
పఁబూనె నే నేమిసేతు
భోక్తయున్నవి బంధనంబు
దను నేనకుంత సరణి.

ర్తయని కొప్పుపై నొప్పుగా
కొప్పిప్పరు లుంచు వారెవ్వరింక

కనకాంగి రమ్మని ఘనహారములు మెడ
నింపుగా వేయు వారెవ్వరింక
జలజాక్షి రమ్మని కులుకుచుఁ జన్నుల
(నెలమిమర్దించు వారెవ్వరింక)
రమణి రోరమ్మని మమతఁ గౌగిటఁ జేర్చి
(నవ్వించి యేలువా) రెవ్వరింక.

గీ॥ పాన్పుమీదను నను గూడి పవ్వళించి
ఇంచువిలుకాని శాస్త్రంబు లెవ్వరింక
లక్ష్యలక్షణ పూర్వవిలక్షణముగ
నరసి చెప్పెదరహహా బిల్హణకవీంద్ర.

ఉ॥ చోరకవీంద్ర నాకయి త్రిశుద్ధిగ నీవు శరీరమిట్లు పెం
పారగనిచ్చి నీవిపుడ యారె తదుత్తమ లోకయాత్ర, వి
స్ఫారతఁ బూననాయెడల ప్రాణములుంచితి లోకనిందయున్
నారకవేదనల్ తరుచునన్నుఁ దపింపగఁ జొచ్చె నక్కటా

ఉ॥ తీరని కోర్కులన్ రతుల తేకువ నాప్రియుఁడైనయట్టి, యా
చోరకవీంద్రు కౌగిటను సొక్కి సుఖించిన నేను, పొందుగా
గోరుదు నేమలోక నృపకుంజరపుత్రిని శర్కరానుభో
దారరసజ్ఞ నింబరస, ధారలఁ గ్రోల దలంచునే భువిన్.

కం॥ మొదట మముగూర్చినప్పుడు
ముదమొదవగ నీదు శాణముల నేసితివో

మదనా మదనారత స
మ్మదుఁజోరుని రాజుచంప మదిఁజూచెదవే.

కం॥ కేకీ కోకీ శౌకీ
పైకీ మీరైన యడ్డపడరాదా శో
కైకాయతావ లోకను
వాకాద్యుల్లోక లోకు నతిధృతితోడన్.

కం॥ ఆళీ రాజమరాళీ
యాళీకేళీవనాంత రావనిజాళీ
హాళిన్ బాళిన్నాదువి
రాళిన్ నృపమాళిఁ దెల్పరారేరుగదా.

కం॥ ఈరీతిబాష్పధారా
పారావారమున వదనవనరుహశోభా
దూరీకృతమై కన్నియ
ధారుణిబడిమేను వదలఁదలఁచుచు నుండెన్.

వ॥ కన్యాంతఃపుర రక్షకులగు దౌవారిక తల్లజులప్పల్లవాధరం గని, తడబడి యొత్తెడలం జూచుచు రాజసమీపంబున కరిగి తగురీతింగని యిట్లని విన్నవించి రది యెట్లనిన.

మ॥ ధరపైఁ వ్రాలుచు లేచుచున్ బొరలుచున్ ధమ్మిల్లమూడన్ కుచో
పరిహారంబులు నుగ్గుగాఁ గనుగవం బాష్పంబులుప్పొంగి, ని
ర్ఝరరీతిన్ బ్రవహింపఁ గంఠమున నిర్బంధంబుగాఁ బైటచే
నురితాఁ బోయఁదలంచె నీతనయ హా యుర్వీశ్వరా వింటివే.

గీ॥ గురుఁడు ప్రాణేశ్వరుఁడు విప్రకులవతంసుఁ
డైన బ్రాహ్మణుఁడిపుడు రాజాజ్ఞవలనఁ
దెగని మును పేనువేగమే తెంపుసేతు
ననియె కన్నియ; వింటివే జనవరేణ్య.

కం॥ అనివిన్నవించు తఱి బ్రా
హ్మణు వెంగటనుండి భృత్యులరుదెంచి "శిరం
బును వడిఁ ద్రెంపంబూనిన
మనమున సంతోషవార్ధి మగ్నుండగుచున్.

కం॥ కలకలనగి కన్నియతోఁ
గలసి మునుపు జేసినట్టి కామక్రీడా
విలసనములు తలఁచుచు ని
శ్చలుఁడై యతఁడున్నవాఁడు జనవర" యనుచున్.

కం॥ వినిపించిన ధరణీపతి
తన తనయకు, బ్రాహ్మణునకుఁ దఱచుగ మమతల్
గొన కొనియెననుచు జంపకుఁ
డని బ్రాహ్మణుఁ బిల్వఁబంచి యంతట వేగన్.

కం॥ త్వరపడుచున్ కన్యాంతః
పురమునకుంజనియె రాజు పొక్కుచు మదిలోఁ
బురపుర కన్నీరొలుకగ
జరుపునన చ్చోటికిఁ కల్పవల్లియు వచ్చెన్

వ॥ చనుదెంచి, యజ్జనసీజనకు లచ్చట విచ్చలవిడిబెరిగిన బిల్హణావధోపక్రమ జనిత దుఃఖాంభోధిదాటదరి నత్తరి గానక సేల పయింబడి పొర్లుచుఁకన్నీరు మున్నీరుగానేడ్చుచు సిగముడి జిక్కుబడినకురులను చెరగిన కాశ్మీర తిలకంబును, చెదరిన మకరికాపత్రంబులును, తెగిన ముత్యాల హారంబులును, ధూళి ధూసరితంబైన దుకూలంబును బడలిన మవ్వంపు మేనును, యుబ్బినరెప్పలును, వాడినమెమ్మోమును గల్గి దెంపుజేసి నిజ కంఠంబున,నకుంఠంబుగా నురి దవిలించుకొని యున్నంగనుంగొని నేఁజెల్లనోయమ్మ యిదియేమి పదుచుఁదనంబని, రోదనంబు సేయుచుఁగల్పవల్లి తల్లడిల్లి యురి వదలించి కౌగింటంజేర్చి బుజ్జగింపుచు తనయ కిట్లనియె,

కం॥ అమ్మా వెఱ్ఱివి గదవే
యిమ్మేయి విడువబూననేటికి మదిలో
నుమ్మలిక బాపు బాపురె
సమ్మోదమొనరింతు నీకుసమ్మద మొదవన్.

కం॥ అని తల్లి మాటిమాటికి
తనుమిక్కిలి బుజ్జగింప దట్టపుతమిచే
తను వెక్కివెక్కి యేడ్వగ
వనజానన యంతఁగల్పవల్లి తనప్రియున్.

కం॥ కనుగొని యిట్లనియెను
జననాయక నీవు మదికిసంతోషంబే

మనతనయ మేను విడువం
బనివడి యత్నంబుసేయఁ బలుకవు మేలే?

మ॥ రమణా నీమనసెంత కట్టడిదయో రాకేందుబింబాస్య యీ
రమణీరత్నము నీదు నందవగదా రాగాంధయై మున్ను నే
రము లాపార్థునితోడ జేసెనని నిర్దాక్షిణ్య చిత్తంబునన్
క్షమ సుంతైనను లేక యీసరణి నాజ్ఞాపింపగా నేటికిన్.

కం॥ గురునకు కైంకర్యంబీ
తరుణి యొనర్చినది ముఖ్యధర్మము నీవీ
తెరవెల్ల శాస్త్రసమ్మత
సరణియనుచుఁ జేసితివి విచారింపకయే.

ఉ॥ ధరణిఁ నిర్జరుఁ జంపినందున మనస్తాపంబునన్ కన్య బం
ధురనిర్బంధ మ్మృతింగనున్ నృపమణీ తోడ్తోన నామీద చె
చ్చెర స్త్రీహత్యయు బ్రహ్మహత్యయును నిశ్శేషంబుగా నీకులం
బరుదారఁగ నశియింపఁజేయు బహుదోషావాప్తి యం తేగదా.

చం॥ నరకము వంశనాశనము నాథుఁడ మేలొ కులంబు పుణ్యలో
కరతిని జెందగోత్రము జగంబున వన్నియ కెక్క కన్నియన్
వరమణియైన భూమిసురవర్యున కిచ్చి యశమ్ము జెంది భా
సుర సురలోక సౌఖ్యముల సుస్థితిగాంచుట మేలొ యెంచినన్

కం॥ కావున వడి దేవా భూ
దేవాగ్రణికొసఁగ కూతు, దేవహితము భూ

దేవహితంబును మానవ
దేవహితమ్ము నిఖిలపితృదేవహితంబున్.

వ॥ అగునని విభుని చరణములపై ననితరవాక్యముగ వ్రాలెనా యమ;రాజాగ్రణి దీనమానసుండై తనప్రియనటులేవనెత్తి తత్తర పడుచున్ గద్గదకంఠుండై యిట్లనియె.

మ॥ వినుమావల్లభ దీప్తకోపముననే విప్రాగ్రణిన్ జంపుడం
చనిపంపించితి మోసమాగద గ్రుతంచార్యా నకుర్వీత కిం
చనవాకార్యమటంచు బల్కుదురు రాజస్త్రీలఁ బెండ్లాడ రా
దని శాస్త్రంబవనీసురావళికి నిషేదార్థంబు బోధించునే.

గీ॥ దానపాత్రము బ్రాహ్మణోత్తముండె కాడె
కావునఁగుమారి నా చోరకవివరునకు
శాస్త్రబుధజనవర బంధుసంయుతముగ
నిచ్చి ధన్యత నొందెద నేనుజగతి.

కం॥ అని పల్కితనయ తోడుత
ననియెన్ మాయమ్మచింతవిడువు మకటా నిను బి
ట్టణువకొసంగెద నమ్మము
మనమున సంతోష మొదవ మహితస్థితిచేన్.

గీ॥ అనుచువారల నూరార్చి యంతనంత
పురము వెలువడి నరపతిపురము పెండ్లి
వేడ్కకై భూరిశృంగార విహితసరణి
చేయఁబని చెను భృత్యనికాయమపుడు.

వ॥ అంత

గీ॥ కొలువుకూటంబునకు రాజకుంజరుండు
వచ్చిసభ జేసి కూర్చుండి వసుమతీశ
మంత్రివిబుధజనంబుల మహితరీతి
పిలువ నంపించి యెల్లర నెలమిఁజూచి.

కం॥ ఘనుఁడగు బిల్హణ కవిచం
చుత్రిన కర్ణ్ణాసనమొసంగి తోరపు చిరు న
వ్వున చంద్రశేఖరునితో
ననియెన్ సభ్యులకుఁగార్యమతి శీఘ్రముగన్

వ॥ వినిపించి మహారాజానుగ్రహంబు గొనుమనిన నతండు
వారల కిట్లనియె.

ఉ॥ వింటిరెసభ్యులార పృధివీపతినందన కావ్యపాఠమున్
గిట్టక చోరుసన్నిధిని కృత్రిమభక్తిని మోముజూపకే
యొంటరి పాటునంజదువ నొయ్యనవారికి పొందుపొందెఁ జూ
వింటిమిటూరినేర్పున కవిప్రభుఁడాచెలితోడ నుండగన్.

వ॥ కొన్నిదినంబు లరుగునంత.

మ॥ ఒక నాడా కవికన్యకామణుల కామోద్రేక సంభోగ న
వ్యకలాపంబులు రాజెఱింగి నియతిన్ వాంఛించి శీఘ్రంబ వి
ప్రకవీంద్రున్ వధింయిపఁబూనొ్ఁ-నఁగఁదాపంబున్ సహింపంగ లే
క కుమారీమణి తెంపుజేసుకొని కాఁగంతంబు బంధించినన్.

కవుత్రైన కల్పవల్లీ మదనాభిరాములు కన్నియ
శ్రేణునకు కన్యాప్రదానంబు విశేషఫలప్రదంబని
నానుగ్రహంబపేక్షించి మీకు విన్నవింప నిపుడ
-ర్యారంభంబునకు శుభోదర్క తర్కపూర్వ
బు వచియింపుడనిన వారలిట్లనిరి.

రామ ధరణీశ్వరు భాగ్యము జెప్ప శేష భా
తీశ గురుశక్రులకైనను శక్యమే ద్విజో
స్పృహుండయి తద్దయు జెద్దగు బిల్హణాఖ్యుఁగ
ప్ర...లకు నాదితు జేయఁదలంచినపుడునన్

వంశ్యుడు మదనసుంద
ఁ డఖిలవిద్యాచణుండు
కి భవ్యాంగియైన
కంటె భాగ్యంబుగలదె.

చోరకవిశేఖరుకై ప్రమదంబెసంగన
తశయ కూతురునిచ్చు తలంపుచే బుధ
కాసక్తతి శోభితసద్గుణ రత్నరాశియా
వు భువనేశ్వరుఁడెంత విశుద్ధమూర్తియో

తిసభికులు వక్కాణించినవిని యత్యంతసంతోష
ండగుచు, సమ్మోహి మహేంద్రుండు చోర
వమానంబుగా కర్పూరవాసిత విటకాదికంబొసంగి

యితరవిద్వత్సభామణుల నంచితగీతిని సత్కరించి యథాస్థానం బునకుం బనిచి కన్యకాపరిణయోపక్రమ కుతూహలంబున మంద హాస భాసమాన వదనారవిందుండై, చంద్రశేఖరు మొగంబు జూచి యతనితో నిట్లనియె.

గీ॥ భువనమోహిని యామినీపూర్ణతిలక
పరిణయంబిట్లు సమకూడె బంధుజనుల
పిలువ నంపింపఁ దగువారిఁ బెట్టి పంపు
మనిన నాచంద్రశేఖరుఁ డట్లొనర్చె.

ఉ॥ అంతట నేగుదెంచిరి సమగ్రమదేభ తురంగపాళితోఁ
కుంతల మాళవద్రవిళ ఘోటకభోట మరాటలాట, భూ
కాంతశిఖామణుల్ తగిన కానుకలం గొని నిండువేడుకన్
స్వాంతము చల్లఁజేయ జలజాత విలోచన పెండ్లిఁ జూడఁగన్.

గీ॥ రాజమండల శోభా విరాజితమయి
మహితగురు బుధకవి లోకమండితమయి
లలితలావణ్య లక్ష్మీ విలాసమగుచు
భాసురంబయ్యె లక్ష్మీనివాసపురము.

ఉ॥ అంతట భూవిభుండు సముదంచితలీల సమాగతావనీ
కాంతశశాంకులం దగిన కాంచనరత్నవిభాస్వదాలయా
భ్యంతరసీమ నుంచి తనయా సముదార వివాహకాల మ
త్యంతమనోవికాసకరమై నెఱికోర్కులు నింపుచుండఁగన్

శా॥ యెన్నాళ్లచ్యుతుఁడాత్మవక్షమునఁ దానింపొంద శ్రీ నుంచునో
యెన్నాళ్లబ్జజుఁడా స్వగహ్వరము నందిల్లాలినిం దాల్చునో
యెన్నాళ్లీశ్వరుఁడర్ధదేహమున నద్రీంద్రాత్మజం గూర్చునో
యన్నాళ్లీకృతిపెంపు గాంచుధరలో నాచంద్రతారార్కమై

ఉ॥ బాగు సుహృన్నిరంతర శుభంకర వైభవశీల సర్వ పు
ష్పంధయ వేణికా నయన పంకజభాను సమానదేహ ప
త్త్రైంధవపాదఘట్టన రసాప్రసరద్బృహు చూర్ణ దుర్నిరీ
క్ష్యాంధజనాయి తారిమనుజాధిప శౌర్య సురేంద్రనందనా.

కం॥ మందర ధీరా యాచక
మందారా రసికవర్య మనుజార్యజనా
నందవిధాయక సేవిత
నందాత్మజ పాదజలజ నందిత విబుధా.

మా॥ కనకకుధరధీరా ఖండితారాతివీరా
ఘనతరసుచరిత్రా కాంతతాక్రాంతచైత్రా
సనయ సకల శిక్షా సారసాహిత్యరక్షా
జనిత నిజజనాళీ సంతతానందహేళీ.

గద్య. ఇది శ్రీమదరవిందనాభ పదారవింద మిళిందాయమాన
మానస భారద్వాజ పవిత్రగోత్ర చెన్నూరు రామ
చంద్రకవీంద్ర... విరచితంబైన శృంగారసుధాసముద్ర
పూర్ణచంద్రోదయంబను మహాప్రబంధమునందు
చతుర్థాశ్వాసము. సంపూర్ణము

రా య బా ర ము
వి న్నా రా ?

"చదివిన భారతమునే చదువవలెను. తినిన గారెలనే తినవలెను" అన్నసామెత మఱచిపోవలదు. భారతములో నిమిడి యున్న యత్యద్భుతమైన ప్లాటు బయలుపడినది. వ్యాసుని హృదయకోశము తెరచితిమి. నాలుగు రాయబారముల సారాంశము అత్యద్భుతమైన "మిష్టరీ" లో నిమిడ్చి వెల్లడించినారము. శకుని దుర్యోధనులు శ్రీకృష్ణునెడల పన్నిన పన్నాగము—అత్యద్భుతమైన విషమరహస్యము. శ్రీకృష్ణుడు ఏవిధముగ తప్పించికొని, తన దివ్యప్రతిభను వెల్లడించెనో ఈరాయబారమున తెలియగలదు. వెంటనే మాకు వ్రాయుడు.

వలయువారు:— భాగవతుల నృసింహశర్మ,
వేగుఁజుక్క గ్రంథమాల,
పూడిపెద్దివారివీధి, బరంపురం, (గంజాం.)

దొంగలున్నారుజాగ్రత!

అసలు నకలు భేద మెఱుంగుఁడు. మాగ్రంథముఁజూచి "ఇమిటేషన్" గ్రంథము కడుపు కక్కుఱితి కెవరైన ప్రకటించిరేమో మోసపోకుడు:—దొంగలున్నారు జాగ్రత!

గమనింపుడు:—మాగ్రంథమాలనుండి వెలువడి విక్రయమునకు సిద్ధముగానున్న గ్రంథములన్ని యొకేసారి కోరువారికి మిక్కిలి తక్కువ వెలకొసంగఁబడును వలయువారికి మా కేటలాగు పంపఁబడును.

రాయబారము

(మహాభారత రాజకీయ విప్లవము)

ఈ రాయబారముంగూర్చి చిత్రపటములతో సహా ఎల్లెడలం బ్రకటించియే యున్నారము. ఇందు చక్కని చిత్రపటములు *Half tone Blocks* గలవు. భారతకాలము నాటి మన మాతృదేశపటము గలదు. కౌరవ వంశవృక్షము గలదు. ఇది మూడుఖండములు, 43 ప్రకరణములు, 300 పుటలు, 5 చిత్రపటములు గల గ్రంథము. నవలవలె హృదయము రంజింపంజేసి, కావ్యమువలె జ్ఞానప్రదమై, నేటి రాజకీయలోకమునకు దర్పణమై, తుదిముట్ట చదువనిదే విడువనీయని యత్యద్భుత సంఘటనలచే స్తంభీభూతత్వమును, దిగ్భ్రమను బొందించి తన్మయతంగలిగించి యలరించు నూతన గ్రంథరత్నము. భారతాంతర్గత పురాతన రాజకీయకథా వృత్తాంతముగల్గి, శ్రీకృష్ణుని దివ్యప్రతిభా విశేషమున శోభిల్లి విశ్వరూపప్రదర్శనముచేం బవిత్రితమైనది. పరమాత్ముని యుక్తి—నరునిశక్తి.

విలువ రూ. **1—8—0** లు (ఖర్చులుగాక)

ఈక్రిందం జేర్కొనంబడిన భాషావిశారదు లీ గ్రంథము నధికముగ గొనియాడి సదభిప్రాయముల నొసంగినారు:—

1. మ. రా. శ్రీ కవిశేఖర వడ్డాది సుబ్బారాయుడుగారు.
2. శ్రీయుత వంగోలు వేంకటరమణయ్యగారు, బి. ఏ. బి. ఎల్.
3. ,, ఆ॥ శేషగిరిరావుగారు, బి.ఏ. (ఆంధ్రభూమి)

ఈ గ్రంథమును ప్రశంసించిన పత్రికలు:—

1. ఆంధ్రభూమి. 2. గృహలక్ష్మి.
3, న్యూ ఒరిస్సా. 4. భారతి—(మదరాసు)
5 . రెడ్డి పత్రిక. etc.

NIRJARA

రక్తశుద్ధికి— నిర్జర —ధాతువృద్ధికి

ధాతువు కారణాంతరములచే క్షీణించినపుడు నరములకు దౌర్బల్యము సంభవించును. మరియు మిక్కిలి వేడిమిబుట్టి, యందువలన రక్తము చెడిపోవును. పైత్యవికారము, ధాతుదౌర్బల్యము, నిస్సత్తువ మొదలగునవి సంభవించి మగతనమునకు లోపము కలిగించును. ఈ నిర్జర యను ఔషధరత్నము రోగులు, ఆరోగ్యవంతులు సేవింపదగినది. అజీర్ణము తొలగించి, అగ్నిదీప్తి కలిగించి, ఆహారవిహారాదులయందుత్సాహమును బలమును గలిగించుటలో దీనిని మించినది లేదని ఆయుర్వేదమహర్షులు ఘోషించియున్నారు. మనపూర్వరాజులు దీనిని సదా సేవించుచుండెడివారు ప్రమేహాది దుర్జయరోగములకు మానిర్జర వజ్రాయుధమని ఘంటాపథముగ చాటుచున్నారము. ఉడుకులకు, వాంతులకు పైత్యవికారమునకు దారుణమేహవాతాదిదోషములకు తిమ్మెరులకు మూలవ్యాధులకు సెగసవాయిలకు, ఉబ్బుపాండువులకు, ఈయౌషధముపయోగింపనిచే ఇంకొకయౌషధముపయోగించి మోసపోకుడు.

20 దినములకు సరిపడు డబ్బా 1కి రూ 2/- లు మాత్రమే.

ఖర్చు కొనువారే భరించవలెను.

ఆయుర్వేద విశారద, వైద్యవిద్వాన్, శ్రీరంగం వేంకటరత్నం,

ఆర్ష వైద్యభవనము, కరణంవీధి, బరంపురం, (గంజాం).

శ్రీ రామ ముద్రణాలయము

బరంపురం, (గంజాం.)

ఇచ్చట అన్నివిధములగు అచ్చుపనులు—బుక్ వర్కు, ఫోటోలు, కేలండర్లు, నోటీసులు పత్రాలు చక్కగ ముద్రించి సకాలమునకు అందచేయగలము. ఇంగ్లీషు, తెలుగు, ఒరియాలో ప్రకటనలు ముద్రించి ఈజిల్లాయంతటను ప్రకటింపదగిన యేర్పాటు చేయబడును వెంటనే వ్రాయుడు:— భాగవతుల నరసింహాశర్మ: ప్రొప్రైటరు

వలయువారు వ్రాయవలసిన చిరునామా:—

భాగవతుల నృసింహశ

వేగుంజుక్క గ్రంథమాల— బరంపురం, గంజ